Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

నీకో లక్ష్యముండటమే కాదు దానిని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునే వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి
- అబ్దుల్ కలాం

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 314 | మంగళవారం 02 జూన్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50
Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## మయన్మార్ అధ్యక్షుడితో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన అధికారిక నివాసం హైదరాబాద్ హౌస్‌లో సోమవారం మయన్మార్ అధ్యక్షుడు యూ మిన్ ఆంగ్ హ్లాయింగ్‌ను కలిశారు. ఇరుదేశాల మధ్య శాంతి, అభివృద్ధి, శ్రేయస్సు కోసం ఇరు నేతలు తమ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చర్చలు జరపనున్నారని భారత విదేశాంగ శాఖామంత్రి ఎస్. జై శంకర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.కాగా, మయన్మార్ అధ్యక్షుడు భారత్ పర్యటన ఇదే తొలిసారి. ప్రధాని ఆహ్వానం మేరకు ఆయన భారత్ పర్యటన మే 30–జూన్ 2 వరకు కొనసాగుతుంది.

## ‘ఫోన్లతో ఆన్సర్ షీట్ల స్కానింగ్’..

- సీబీఎస్ఈ ఉదంతంపై రాహుల్ గాంధీ నిప్పులు! 2లో
- సీబీఎస్ఈ టెండర్లలో అవినీతి జరిగిందన్న రాహుల్
- ప్రైవేట్ సంస్థ కోసం టెండర్ రూల్స్ మార్చారని విమర్శ
- మొబైల్ ఫోన్లతో ఆన్సర్ షీట్లను స్కాన్ చేసినట్లు వెల్లడి
- పోర్టల్ హ్యాక్ చేసి లోపాలను బయటపెట్టిన ఎథికల్ హ్యాకర్
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్





## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు

- కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం

దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను కేంద్ర ప్రభుత్వం నియ మించింది. ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసిన పేర్లకు కేంద్రం ఆమోదం తెలపడంతో ఈ నియామకాలు ఖరారయ్యాయి. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న వారిలో నలుగురు వివిధ రాష్ట్రాల హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు కాగా, మరొకరు సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాదిగా ఉన్నారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ సోమవారం నోటిఫికేషన్ వెలువరించింది. సుప్రీంకోర్టు న్యాయ మూర్తులుగా పదోన్నతి పొందిన

- మిగతా2లో..




# అవినీతి ఊటలో.. అక్రమార్కుల వాటా..?

## - గాడితప్పిన ఏపీ వాణిజ్య శాఖ..

రాష్ట్ర ప్రగతి, వికాసాలకు, ప్రజాసంక్షేమం, పాలనా వ్యవహారాలకు అత్యధిక ఆదాయం సమకూర్చుకునే అవకాశాలు ఉన్న వాణిజ్య పన్నుల శాఖ ఇంకా మందగమనం వీడేలా లేదు. రాష్ట్ర తలసరి ఆదాయంలో ఆశాఖనుంచి 60 శాతానికి మించి వసూళ్లకు అవకాశం ఉన్నా.. అధికార యంత్రాంగం ఉదాసీనత వీడేలాలేదు. ప్రస్తుత ఆదాయానికి తోడు ప్రతి నెలా వందల కోట్ల పై చిలుకు రాబడికి మార్గా లున్నా చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు. ప్రాంతీయంగా పేరుకపోయిన, అధికారులు, కొందరు సిబ్బంది క్షేత్రస్థాయి వ్యవహారాలను శాసిస్తూన్నా.. ఆపై స్థాయి అధికార గణం చూసీ, చూడనట్లు వ్యవహరిస్తోంది.

శాఖాపరమైనపాలనా వ్యవహారాలు గత కొంత కాలంగా అక్రమాల కు ఆలవాలంగా మారినా.. అన్నీ స్థాయుల్లో సర్దుబాట్లు జరుగుతున్నాయే కాని.. దిద్దుబాటు చర్యలు జరగడం లేదు. ఆ శాఖలో గాడి తప్పిన పాలనా వ్యవహారాలను.. సరిదిద్ద మని రాష్ట్ర ఉన్నత న్యాయాస్థానం చివాట్లు పెట్టినా.. మునుపటి తప్పిదాలకు మోక్షం కలగడం లేదు. పన్నుల ఎగవేతను, వ్యక్తిగత ఆదాయ వనరుగా మలుచుకొన్న అక్రమార్కుల ఆగడాలు, అంకంతకూ శృతి మించుతున్నా.. నియంత్రించే వ్యవస్థను రూపమిచ్చే ప్రయత్నాలు ఊపందు కోవడం లేదు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అవినీతి పరుల ఉన్నతికి.. అంతకంతకూ రాజబాటలు పుట్టుకొస్తున్నాయే కాని.. పుట్టగొడుగుల్లా మొలకెత్తుతున్న అక్రమ వ్యవహారాలకు అడ్డూ..అపు, ఉండటం లేదు.

- అక్రమార్కులదే ఇష్టారాజ్యం..
- తూతూ మంత్రంగా విచారణ ..
- శాసన సభ సమావేశంలో చర్చ..
- ఏసీబీ రైడ్లతో ఆగని అవినీతి ..
- ‘ఆర్టీఏ’ దరఖాస్తులు బేఖాతర్ ..
- చిత్తశుద్ధితో జీఎస్టీ ఆదాయ వృద్ధి..

సూర్య వాస్తవం,
ఏపీ ప్రత్యేక ప్రతినిధి:

ఆంధ్ర ప్రదేశ్ జీఎస్టీ వ్యవహారాల్లో రెండంచెల విధానం కొనసాగుతోంది. జీఎస్టీ క్రమబద్ధీకరించే క్రమంలో కేంద్ర ప్రభుత్వం 2.0 పేరుతో సంస్కరణలు చేపట్టి, కేంద్ర రాష్ట్ర పన్నుల వాటాలను నిర్దేశించింది. పన్నుల్లో పారదర్శకత వినియోగదారులకు ఊరట నిచ్చేందుకు 5,–18 శాతం శ్లాబులు ఏర్పరిచి సడలింపులనిచ్చింది. రాష్ట్ర జీఎస్టీ (ఎస్.జీ.ఎస్.టీ) వ్యవహారాలను ఆధ్రప్రదేశ్ కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ (ఏపీసీటీడీ) జీఎస్టీ రాష్ట్ర కోడ్ 37 నియంత్రిస్తుంది. సెంట్రల్ జీఎస్టీని కేంద్ర పరోక్ష పన్నుల కస్టమ్ బోర్డ్ (సీబీఐసీ)పర్యవేక్షిస్తుంది.

రాష్ట్ర జీఎస్టీ వ్యవహారాల్లో పారదర్శకత,రిజిస్ట్రేషన్లు సమర్థ సేవల మదింపునకు రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ మిత్ర పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. జీఎస్టీ సేవల ప్రాధాన్యతలపై ప్రజల్లో చైతన్యం అవగాహన పెంపొందించేందుకు వంద రోజుల పాటు కొనసాగే.. జీఎస్టీ ఉత్సవ్ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది ఘనంగా నిర్వహించింది. అప్పట్లో అక్టోబర్ 16న కర్నూలో

- మిగతా 2లో..



## జూన్ 6న జరిగే నిరసనల్లో పాల్గొననున్న కాక్రోచ్ జనతాపార్టీ వ్యవస్థాపకుడు

3లో

## ఆగస్టు 15 నుంచి సంజీవని

- ఏఐ డాక్టర్‌తో డిజిటల్ వైద్యం
- ముందుగానే కాలువలకు నీళ్లు
- ప్రజావేదికలో సీఎం చంద్రబాబు
- త్వరలో యూనివర్సల్ హెల్త్ పాలసీ

కాకినాడ – సూర్య వాస్తవం



ఆగస్టు 15 నుంచి సంజీవని కార్యక్రమా న్ని అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని సిఎం చంద్రబాబు తెలిపారు. ఖరీదైన వైద్యం కోసం అప్పులు చేయకుండా యూనివర్సల్ హెల్త్ పాలసీని తీసుకొస్తున్నామన్నారు. సంజీవని పేరిట వ్యక్తిగత ఆరోగ్యం కోసం డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందించి పర్యవేక్షిస్తామని, ఎఐ డాక్టర్‌ను కూడా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. కాకినాడ జిల్లా తుని మండలంలోని చామవరంలో సోమవారం " పేదల సేవలో ప్రజా వేదిక" కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది ముందుగానే కాలువలకు నీళ్లు విడుదల చేశామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

- మిగతా 3లో..



## వర్షాభావ పరిస్థితులకు సిద్ధంగా ఉండండి

- నదీ జలాల విడుదలపై ఎగువ రాష్ట్రాలతో సమన్వయం చేసుకోవాలి
- ప్రొరేటా ప్రకారం డ్యామ్‌ల వారీగా విడుదలపై చర్చించాలి

డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు ఇప్పుడే పూర్తి చేయండి : సీఎం రేవంత్ రెడ్డి

3లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# అవినీతి ఊటలలో.. అక్రమార్కుల వాటా..?

(మొదటిపేజీ తరువాయి)

'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భారీ బహిరంగకు సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. ఒకవైపు ప్రధాని బహిరంగ సభ కొనసాగుతుండగానే .. మరో వైపు రాష్ట్ర రాజధాని నగరం విజయవాడ వాణిజ్య శాఖలో, రాష్ట్రం యావత్తు సిగ్గుపడే ఉదంతం చోటు చేసుకుంది. పై అధికారుల ప్రోద్బలంతో.. ఒకే చోట ఏళ్లుగా తిష్ఠవేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఓ చిరుద్యోగిని, అవినీతి నిరోధక శాఖ బృందాలు వలపన్ని అరెస్టు చేశాయి. పన్నుల వసూళ్ల బాధ్యతతో ఏ మాత్రం నిమిత్తం లేని, ఆ ఉద్యోగి అక్రమార్జన కోట్లకు పడగలెత్తడంతో ఏసీబీ అధికారులే విచారణ దశలో విస్తుపోయారు. వాస్తవానికి సీటీవో స్థాయి అధికారి తనిఖీలు చేపట్టాలన్నా.. డివిజన్ స్థాయి సంయుక్త కమిషనర్ అనుమతి తప్పనిసరి. తనిఖీ అర్హతలు లేక పోయినా సదరు చిరుద్యోగి బరితెగింపులో, లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయనేది స్పష్ట మవుతోంది. ఇదే మాదిరిగా పై స్థాయి అధికారుల ప్రోద్బలంతోనే ఈ తరహా తతంగం అనేక చోట్ల గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుందనే విమర్శలు రాష్ట్ర వ్యాప్తంగా మీడియాలో చర్చకు వచ్చాయి.

### దశాబ్ద కాలంగా వాణిజ్య శాఖలో అక్రమార్కుల హవా

గత ఎంతో కాలంగా వాణిజ్య శాఖా వ్యవహారాల్లో అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయనే పుకార్లు అన్నీ చోట్ల చక్కర్లు గొడుతూనే ఉన్నాయి. విజయవాడలో ఆశాఖకు చెందిన ఉపకమిషనర్ స్థాయి అధికారిని ఏసీబీ బృందాలు ఎప్పటినుంచో అనుసరిస్తూ .. 2016 జులై నెలలో వలపన్ని పట్టుకున్నాయి. అక్ర మార్జనను రుజువుచేసే తిరుగులేని ఆధారాలు, మీడియా ముఖంగా వెల్లడించాయి. ఏసీబీ దాడులలో నిలువునా చిక్కిన సదరు అధికారిపై, నగర కమిషనరేట్ పరిధిలోని పటమట పోలీస్ స్టేషన్లో అవినీతి,అక్రమార్జనను రుజువుచేసే 383,420,506 ఐపీసీ సెక్షన్ల ఆధారంగా క్రిమినల్ కేసు నమోదైంది. అప్పట్లో ఈ కేసు ఉమ్మడి తెలుగురాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఆ శఖలో పేరుక పోయిన అవినీతి వ్యవహారాలు, అక్రమార్జన కట్టడాలు, బినామీల పేరుతో ఆస్తుల లావాదేవీలెన్నో వెలుగుచూశాయి. అపై శాఖా పరంగా తూతూ మంత్రం విచారణ షరామూలుగానే జరిగింది.

### పదేళ్లుగా ఎటూ తేలని ఏసీబీ కేసు

డిప్యూటీ ఉన్నతాధికారిపై ఏసీబీ దాడి జరిగి అటుఇటుగా 2026 నాటికి 10 ఏళ్లు కావస్తున్నాయి. అప్పట్లో విజయవాడ పటమట పోలీసు స్టేషన్లో జులై 17న 484 క్రమసంఖ్యతో నమోదైన ఎఫ్.ఐ.ఆర్‌పై చేపట్టిన తదుపరి చర్యలపై నేటికి స్పష్టత లేదు. కేసు నమోదు జరిగిన నాటి నుంచి, విచారణను నీరుగార్చే ప్రక్రియ, గుట్టుచప్పుడుకాకుండా కొనసాగిందనే ఆరోపణలు ఆంతరంగిక వర్గాలనుంచి వినవస్తున్నాయి. సంబంధిత కేసులో ఛార్జిషీటు దాఖలై చట్టపరమైన విచారణ జరిగి ఉంటే .. ఆధారాలతో సహా పట్టుబడ్డ అధికారిపై తగు రీతిన చర్యలు చేపట్టి ఉంటే ఆ శాఖలోని ఇతరులకు అవి కనువిప్పుగా ఉండేవి. క్రిమినల్ కేసు నమోదైనా సదరు అధికారి పదేళ్ల కాలంలో అంచెలంచెలుగా పదోన్నతులు పొందడం వెనుక దాగి ఉన్న అపోహలు,అపార్థాల తెరలు నేటికి తొలగలేదు. ఏసీబీ దాడుల విషయమై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలు కోడై కూసినా తగు చర్యలు లేక పోవడం.. ఇప్పటికీ పలు రకాల అనుమానాలకు ఆస్కారం ఏర్పడుతుంది. అంచెలంచెలుగా పదోన్నతులు పొంది పై స్థాయికి చేరిన సదరు ఉన్నతాధికారే, డిపార్టుమెంటులో తనదైన హవాను నడిపిస్తున్నారనే ప్రచారం జోరుగా ఆశాఖలో జరుగుతోంది.

### 2018లో ఏసీబీకి చిక్కిన అడిషనల్ కమిషనర్

విజయవాడ కమర్షియల్ ట్యాక్స్ డివిజన్ అధికారి ఏసీబీకి చిక్కిన మాదిరిగానే 2018 జనవరిలో స్టేట్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ ఏసీబీ ట్రాప్‌కు చిక్కారు. స్వయంగా ఆయన ఈడ్పుగల్లులోని తన కార్యాలయంలో.. ఐటీడీ సిమెంటేషన్స్ ప్రతినిధులను నుంచి పట్టపగలు ఏక మొత్తంగా 27 లక్షల నగదును లంచంగా తీసు కుంటూ అప్పట్లో పట్టుబడ్డారు. వాణిజ్య సంస్థలపై సీటీఓ స్థాయి అధికారులు దాడుల్లో విధించే జారిమానాల్లో అభ్యంతరాలపై అదనపు కమిషనర్ పునర్విచారణ అధికారం ఉంటుంది. రిఫండ్ ఫైళ్లపై కూడా ఆజమాయిషీ ఉంటుంది. అప్పీళ్లపై వాస్తవాల ఆధారంగా సర్దుబాటుకు ఆస్కారం ఉంటుంది. ఆ హోదాను దుర్వినియోగం చేస్తూ సదరు అదనపు కమిషనర్ అనేక అక్రమాలకు పాల్పడ్డారే సమాచారం అప్పట్లో వెలుగు చూసింది. అయినాగాని శాఖాపరమైన చర్యల్లో పురోగతి అంతంత మాత్రమేనన్న అభిప్రాయం బలంగా పెనవేసుకుపోయింది. వ్యవస్థలను అవలీలగా మేనేజ్ చేయడం ద్వారా, తూతూ మంత్రం విచారణతో సమస్య సమిసి పోయిందనే అభిప్రాయం శాఖాపరంగా బలంగా నాటుకుంది.






మూలన పడ్డ ప్రింటర్లు..

### రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారిపై విజిలెన్స్ విచారణ:

గతంలో ఇదే తరహా ఆరోపణలు కమర్షియల్ ట్యాక్స్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారిపై కూడా వచ్చాయి. అయన ప్రమేయంతో జరిగిన అక్రమాలపై కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌కు కూడా అప్పట్లో ఫిర్యాదులు అందాయి. కమిషనర్ స్థాయి అధికారిపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ప్రాంతీయ విజిలెన్స్ కమిషన్ విచారణ జరిపి అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదిక అందించడం.. శాఖాపరమైన సంచలన అంశం అయింది. 2016లో ఏసీబీకి చిక్కిన డిప్యూటీ కమిషనర్‌పై వీసమెత్తు చర్యలు లేకుండా కొమ్ముకాశారనే అరోపణలు కూడా అప్పట్లో ఆయనపై వెల్లువెత్తాయి. అవినితి,అక్రమాలకు ఆలవాలంగా మారిన వాణిజ్య పన్నుల శాఖలో.. ఓ పదేళ్ల వ్యవధిలో కింది స్థాయినుంచి అత్యున్నత స్థాయి అధికారి వరకు చోటుచేసుకున్న ఈ నాలుగు ఉదంతాలు పక్కా ఆధారాలతో వెలుగు చూసినవే. గతేడాది అక్టోబర్ 16న భారత ప్రధాని రాష్ట్ర పర్యటనలో ఉండ గా.. విజయవాడలో వెలుగుచూసిన ఏసీబీ దాడిలో పట్టుబడ్డ చిరుద్యోగి, నాల్గో తరగతి ఉద్యోగి. కాగా.. అంతకు ముందు చోటు చేసుకున్న ఉదంతాలన్నీ వరుసగా కిందనుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారి వరకు సాగించిన అక్రమ వ్యవహారాలను వెలుగులోకి తెచ్చినవే. ఖచ్చితమైన సమాచారంతో ఎప్పుడో ఒకప్పుడు, ఏసీబీ వలకు చిక్కేవి మచ్చుకు ఒకటి అర మాత్రమే ఉంటాయి. ఇవి కాక గుట్టుచప్పుడు కాకుండా పకడ్బందీగా జరిగి అక్రమాలకు ఆ శాఖలో కొదవ ఉండదు.

### వెలుగుకు నోచని చీకటి కోణాలు ఎన్నెన్నో

శాఖాపరమైన అక్రమాలకు అస్కారం ఏర్పడినప్పుడు, ఏ స్థాయిలోనూ వాటి చీకటి కొణాలు వెలుగు చూడకుండా ఆయా స్థాయి అధికారులు తమ,తమ పరిధిలో ఎప్పటికప్పుడు జాగ్రత్త పడటం వారికి వెన్నెతో పెట్టిన విద్య. శాఖాపరమైన అవసరాలకు వినియోగించే స్టేషనరీ.. కొనుగోళ్లలో.. కంప్యూటర్లు,ల్యాబ్ టాబ్‌లు, ట్యాబులు,ప్రింటర్లు ఇతరత్రా సామగ్రి కొనుగోళ్లలో, కోట్ల రూపాయాల అక్రమాలు ఏటా చోటు చేసుకుంటాయనే ఆరోపణలు.. ప్రధానంగా ఆ శాఖలోని ఆంతరంగిక వర్గాలనుంచి వినవస్తుంటాయి. బహిరంగ మార్కెట్లో నిర్దేశిత ధరపై సందరు సామగ్రి అంతటా కారుచౌకగా లభిస్తున్నప్పటికీ., వాటిని కాదని కమీషన్లు తేరగా ముట్టచెప్పే పంపిణీ దారులనుంచి, కొనుగోళ్ల తంతంగం నడుస్తుందనే ఆరోపణలు వినవస్తున్నాయి. అనేక రెట్లు అదనపు ధర చెల్లించి ఆ సామగ్రిని కొనుగోళ్లు చేసినప్పిటికీ నాణ్యత లోపించిన కారణంగా వాటి పనితీరు మునాళ్ల ముచ్చటగానే మిగిలిపోతుందనే విమర్శలు సర్వ సాధారణం. కొనుగోళ్లు చేసిన వాటిలో అత్యధికం పనిచేయక మొరాయించ డంతో, తరుచూ వాటిని అటకెక్కించడం పరిపాటి. వాటిని తుక్కు సరుకుల కింద చేర్చడం జరుగుతుందనే ఆవేదన చెందేవారు లేక పోలేదు.

### ఆర్టీఏ సమాచారం కోరితే బేఖాతర్ :

మార్కెట్ ధరతో నిమిత్తం లేకుండా అనేక రెట్లు అదనపు ధరతో, అరకొర నాణ్యతతో కొనసాగుతున్న కొనుగోళ్ల వ్యవహారంలో మతలబుపై బయటకు పొక్కిన సమాచారంపై .. ఆధారాల సేకరణకు సమచార చట్టం ద్వారా అందే ఫిర్యాదులపై ఆయా స్థాయి అధికారుల్లో ఎటువంటి స్పందన ఉండదు. అనేక ఏళ్లుగా నిరాటంకంగా సాగిస్తూ వస్తున్న ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విజిలెన్స్ విచారణ జరిపిస్తే.. కొనుగోళ్ల లోగుట్టంతా బట్టబయలవుతుందని,నిజానిజాలు తేటతెల్లమవుతాయనే అభిప్రాయం ఆ శాఖలో నెలకొంది. అనేక చోట్ల,పలు అంశాలపై ఆర్టీఏ చట్టం ద్వారా కొరిన సమాచారాన్ని మసిపూసి మారేడు చేసి అందిచడం., తమ పరిధిలోని అంశం కాదని దరఖాస్తును కొన్ని సార్లు తిరస్కరిచడం ఆ శాఖలో సర్వ సాధారణం. ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డ అధికారులకు సంబంధించిన సమాచారంపై ఆర్టీఏ ద్వారా కోరినా., సంబంధిత ఆధారాలు వెలుగుచూసినా.. తమ వద్ద ఆ పరిధి సమాచారం ఏదీ లేదని దరఖాస్తును తిరస్కరించడం, ప్రత్యామ్నాయంగా వేరే శాఖను ఆశ్రయించమని సూచించడం, శాఖలో షరామామూలు వ్యవహారమే.

### జీఎస్టీ ఆదాయం పెంపునకు అవకాశాలు

ఇది ఇలా ఉండగా జీఎస్.టీ తలసరి ఆదాయంలో దేశం మొత్తం మీద, తెలుగురాష్ట్రాలు తెలంగాణా, అంధ్ర ప్రదేశ్‌లు వరుసగా 9,10 స్థానాల్లో ఉన్నాయి. ప్రత్యేకించి ఆంధ్ర రాష్ట్రం నుంచి వృద్ధి రేటు ఆశాజనకంగా ఉండి.. ఆపై వ్యతాసం వసూళ్ల నికర విలువను బట్టి మారు తుంటుంది. జీఎస్టీ నిబంధనల ప్రకారం 40 లక్షల రూపాయల వార్షిక టర్నోవర్ కల్గిఉన్న ఏ వ్యాపారమైన జీఎస్టీ పరిధిలోకి వస్తుంది. నిర్దేశిత నిబంధనల మేరకు, సంబంధిత వ్యాపార సంస్థలన్నీ విధిగా జీఎస్టీ లైసెన్సులు పొందాల్సి ఉంటుంది. ఆ ప్రకారం ఈ ఏడాది ఎప్రిల్ నెల ఒక్కంటికి రాష్ట్ర జీఎస్టీ వసూళ్ళు 3.796.91 కోట్లు జరిగాయి. అదే గతేడాది ఏప్రిల్ నెలలో 3.554.27 కోట్ల వసూళ్లు జరిగాయి. ఆ ప్రకారం వృద్ధి రేటు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో 6.83 శాతం అధికంగా ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో జీఎస్టీ వసూళ్లు 3061 కోట్లు కాగా, గతేడాది ఫిబ్రవరి వసూళ్ళతో పోలిస్తే 5.45 శాతం వృద్ధి రేటు కల్గి ఉంది. వాస్తవానికి శాఖాపరమైన కసరత్తు చిత్తశుద్ధిగా జరిగితే ఇప్పుడున్న వృద్ధి రేటుకంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంది. నెలసరి జీఎస్టీ వసూళ్లలో ప్రతి నెలా వందల కోట్ల పెంపు జరిగి, రాష్ట్ర ఖజానాకు అదనంగా వందలకోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉంది. ఆ శాఖలో అంతర్గతంగా వేళ్ళూనుకున్న అక్రమార్కుల కార ణంగా వ్యవస్థీకృత అవినీతి అందుకు అడ్డుగోడగా ఉంది. చాటుమాటు వ్యవ హారాలు కొనసాగడం వల్ల ఎక్కడిక్కడ వాణిజ్య శాఖకు రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది.

### వాణిజ్య శాఖలో అవినీతిపై అసెంబ్లీలో రచ్చ

వాణిజ్య శాఖలోవ్యవస్థీకృతంగా పేరుక పోయిన అవినీతి కారణంగా కోట్ల రూపాయల పక్కదారి పట్టి రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లుతోంది. ఆ శాఖలోని వ్యవస్థీ కృత అవినీతిపై వేరే ఆధారాలు, సాక్షాలు అక్కర లేదు. ఏకంగా ఇటీవలి శాశన సభ సమావేశాల్లో ఈ అంశమై తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. శాసన సభలో ఆముదాల పల్లి ఎమ్మెల్య కూనరవికుమార్ తీవ్ర స్థాయి ఆరోపణలు చేశారు. నిండు సభలో జరిగిన ఈ చర్చ ఆ శాఖ పనితీరును అద్దం పడుతోంది. ఓ దశలో ఎమ్మెల్యే రవి కుమార్ గాడితప్పిన పన్నుల వ్యవస్థపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.




బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో .. జీఎస్టీ శాఖ పనితీరుపై విమర్శలు గుప్పిస్తున్న ఆముదాలవలస ఎమ్మెల్ కూన రవికుమార్ ( ఫైల్ ఫొటో)

కొందరు అధికారుల వల్ల రాష్ట్ర ఖజానాకు గండిపడుతుందని విమర్శించారు. అందుకు విశాఖపట్టణాకి చెందిన ఓ స్టీల్ వ్యాపారి ఉదంతాన్ని ఉదాహరించారు. సదరు వ్యాపారి ఇంచుమించు 975 కోట్ల జీఎస్టీ పన్ను ఎగ్గొడితే, వాణిజ్యపన్నుల శాఖ అధికారగణం నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరించిదని దుయ్య బట్టారు. ఆ వ్యాపారి అక్రమ ఎగవేతను గుర్తించి నోటీసిచ్చిన అసిస్టెంట్ కమిషనర్‌పై ఆశాఖ ఉన్నత స్థాయి అధికారులు కక్ష సాధింపులు చేపట్టారని ఆరోపించారు. స్టీల్ వ్యాపారి అక్రమాలను నిలువరించే ప్రయ త్నంచేసినందుకు ముందుగా సహాయ కమిషనర్‌ను పాడేరుకు బదిలీచేశారన్నారు. ఆపై పలు ప్రలోభాలకు లొంగి ఆయన్ను సస్పెండ్ చేశారని విమర్శించారు. సదరు స్టీల్ వ్యాపారి ఈ వ్యవహారమై హైకోర్టును,ఆపై సుప్రీం కోర్టును ఆశ్రయించినా వాణిజ్య శాఖలో చలనం లేదని, శాఖాపరమైన కౌంటరు దాఖలు చేసే విషయమై ఉన్నతాధికారుల్లో జవాబుదారితనం లోపించిందని దుయ్యబట్టారు.

### స్వంత వెబ్‌సైట్‌తో వాణిజ్య పన్నుల శాఖ నిధులు పక్కదారి:

గత ప్రభుత్వ హయాంలో విశాఖకేంద్రంలో ఉండే ఉపకమిషనర్ ఒకరు పన్నుల రాబడికి.. వాణిజ్యపన్నుల శాఖ వెబ్‌సైట్‌ను సొంతగా రూపొం దించి, ఏకంగా 1200 కోట్ల రూపాయల పన్నులను వసూలు చేసి దారిమళ్లించినా.. చర్యలు చేపట్టక పోవడాన్ని ప్రశ్నించారు. జీఎస్టీ పన్నులను దారి మళ్లించిన సదరు అధికారికి కన్ఫర్డ్ ఐఏస్ కిరీటానికి సిఫార్సు చేసే ప్రయత్నాలు ఆశాఖ నుంచే నిస్సిగ్గుగా జరిగాయని దుయ్యబట్టారు. ఆ శాఖ కేంద్ర కార్యాయంలో పనిచేసే మరో ఉన్నతాధికారి అంశమై ఎమ్మెల్యే కూనరవికుమార్ ఇదే సందర్భంలో పలు రకాల అవినీతి ఆరోపణలు చేయడం గమానర్హం. ఆ అధికారి అక్రమార్జనతో వందల కోట్లకు పడగలెత్తారని విమర్శించారు. ఓ మెడికల్ లాబెరేటరీ కంపెనీకి సంబంధించిన జీఎస్టీ రిఫండ్ ఫైల్‌పై 130 కోట్ల అదనపు రిఫండ్ ఇచ్చారని ఆరోపించారు. వీటిపై చర్యలు లేక పోవడాన్ని అసెంబ్లీ దృష్టికి తెచ్చారు.

### జీఎస్టీ చట్టం అమలు జరిగితే కోట్ల వసూళ్లు

అసెంబ్లీ చర్చ సందర్భంలో జీఎస్టీ 2017 కొత్త చట్టం పకడ్బందీగా అమలు జరగడం లేదని ఎమ్మెల్యే కూన రవికుమార్ విమర్శించారు. అధికారులు నిబద్ధతో వ్యవహరిస్తే వ్యాట్ సమయంలో వసూళ్లు కాక నిలిచి పోయిన, 7.732 కోట్ల రూపాయాలు సునాయాసంగా వసూలైతాయని తెలిపారు. జీఎస్టీ పెండింగ్ బకాయిల వసూలుకు ఒన్‌టైం సెటిల్ మెంట్ విధానం అమలుపర్చాలని, తద్వారా ఏకకాలంలో 3వేల కోట్ల బకా యిలు వసూలయ్యే అవకాశం ఉందన్నారు. జీఎస్టీ వసూళ్లలో అధికారుల చిత్తశుద్ధిలోపించిన కారణంగా, 2023-24 వరకు రాష్ట్రం లో 11.863కోట్ల పన్ను బకాయిలు పేరుకపోయాయని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో తిరుపతి ప్రాంతంలో నకిలీ జీఎస్టీ బిల్లులతో 515 కోట్ల పన్నులు స్వాహా అయ్యాయని ఆరోపించారు. రాష్ట్రానికి అక్రమ మార్గాల్లో బంగారం రవాణా అవుతుందని, ఈ వ్యవహరమంతా అధికార గణానికి తెలిసినా తగురీతిలో నియంత్రించలేక పోతున్నారని, ఫలితంగా కోట్లల్లో జీఎస్టీ ఆదాయానికి గండి పడుతుందన్నారు. వాణిజ్య శాఖ అధికారుల చిత్తశుద్ధి, నిబద్ధత, పనితీరుకు ప్రత్యేకించి రుజువులు అక్కర్లేదు. నిండు శాసన సభలో జరిగిన చర్చకు మించిన సాక్షాధారాలు అవసరం లేదు. ఉద్యోగుల పదోన్నతుల అంశమై, గాడి తప్పిన పాలపై ఇటీవల రాష్ట్ర హైకోర్టు మందలింపు వ్యాఖ్యలకు మించిన సమర్ధన అవసరం లేదు. ఇకనైనా వాణిజ్య పన్నుల శాఖ., అపవాదుల ఊబినుంచి బయటపడే ప్రయత్నాలు చేస్తే మంచిది. ఉన్నతాధికార గణం మొద్దు నిదుర వీడి, దాగుడుమూతలు మాని అక్రమార్కులపై 'కొరడా' ఝుళిపిస్తేనే కాని వాణిజ్య వ్యవస్థ బాగుపడదు.

# 'ఫోన్లతో ఆన్సర్ షీట్ల స్కానింగ్'..

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

మొబైల్ ఫోన్లతో ఆన్సర్ షీట్లను స్కాన్ చేసి దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేశారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ బోర్డుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 12వ తరగతి డిజిటల్ మూల్యాంకన ప్రక్రియ టెండర్లలో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. ఓ ప్రైవేట్ సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలను తుంగలో తొక్కడం వల్లే విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ధ్వజమెత్తారు.

### ఒక్క కంపెనీ కోసం?

ఈ వివాదంపై పరిశోధన చేసిన విద్యార్థి సార్థక్ సిద్ధాంత్ నివేదికను రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "మే 2025లో విడుదల చేసిన సీబీఎస్ఈ టెండర్ నిబంధనల ప్రకారం.. ఆన్సర్ షీట్లను ఆటోమేటిక్ రోబోటిక్ స్కానర్లతో కనీసం 300 డీపీఐ స్పష్టతతో స్కాన్ చేయాలి. కానీ ఆగస్టులో మళ్లీ విడుదల చేసిన టెండర్‌లో ఈ రూల్స్ అన్నింటినీ గుట్టుచప్పుడు కాకుండా తొలగించారు" అని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. 'కోఎఫ్ట్ ఎడ్యూటెక్' అనే ఒకే ఒక్క ప్రైవేట్ కంపెనీకి ఈ కాంట్రాక్ట్ కట్టబెట్టడానికే నిబంధనలను మార్చారని ఆరోపించారు.

### మొబైల్ ఫోన్లతో స్కాన్

టెండర్ మార్పుల వల్ల స్కాన్ల క్వాలిటీని 200 డీపీఐకి తగ్గించారని చివరికి సదరు సంస్థ ఆన్సర్ షీట్లను ప్రొఫెషనల్ స్కానర్లతో కాకుండా మొబైల్ ఫోన్లతో స్కాన్ చేసిందని రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఫలితంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో పేజీలు సరిగ్గా కనిపించకపోవడం, బ్లర్‌గా మారడం, కొన్ని పేజీలు పూర్తిగా మాయమవడం వంటి దారుణాలు జరిగాయన్నారు. ఇవన్నీ పొరపాట్లు కావని, ఒక వెండర్‌కు లాభం చేకూర్చడం కోసం చేసిన పక్కా ప్లాన్ అని, ఇది ముమ్మాటికీ పెద్ద మోసమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ప్రధాని మౌనంపై విమర్శలు

దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసిన ఈ భారీ స్కామ్‌పై ప్రధానమంత్రి మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘోర వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

### ఎథికల్ హ్యాకర్ బయటపెట్టిన లోపాలు

మరోవైపు 19 ఏళ్ల ఎథికల్ హ్యాకర్ నిసర్గ అధికారి కూడా ఈ డిజిటల్ మూల్యాంకన పోర్టల్‌లోని భద్రతా లోపాలను స్క్రీన్ షాట్లతో సహా బయటపెట్టారు. ఇంటర్నెట్ ఉన్న ఎవరైనా విద్యార్థుల ఆన్సర్ షీట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అలాగే స్కాన్ చేసిన పేజీలపై మొబైల్ ఫోన్ల నీడలు, మడతలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సార్థక్ సిద్ధాంత్ కూడా ఆధారాలను బయటపెట్టారు. ప్రొఫెషనల్ స్కానర్లు వాడితే ఇలాంటి నీడలు రావడం అసాధ్యమని బోర్డును ప్రశ్నించారు.

# సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు

(మొదటిపేజీ తరువాయి)

వారిలో జస్టిస్ చంద్రశేఖర్ (బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ షీల్ నాగు (పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్ (మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ అరుణ్ పల్లి (జమ్మూ కశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), సుప్రీం కోర్టుకు చెందిన ప్రముఖ సీనియర్ మహిళా న్యాయవాది వి. మోహన ఉన్నారు. న్యాయవాది మోహన 1988లో కోయంబత్తూరు లా కాలేజీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అయిదేండ్ల లా డిగ్రీ మొదటి బ్యాచ్ విద్యార్థి. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్‌ల వద్ద జూనియర్‌గా ఉన్నారు. 1996లో ఏఓఆర్ పరీక్ష పాసైన తర్వాత ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్వతంత్రంగా ప్రాక్టీస్ ప్రారంభించారు. వివిధ కేసుల్లో సీనియర్ న్యాయవాదులు కపిల్‌సిబల్, కెకె వేణుగోపాల్, పి. చిదంబరం, అరుణ్ జైట్లీ, అంద్యార్జునలతో కలిసి పనిచేశారు. 2015 ఏప్రిల్ 23న సీనియర్ న్యాయవాది హోదా పొందారు. ఈమె చేరికతో సుప్రీం కోర్టులో మహిళా జడ్జిల సంఖ్య రెండుకు చేరినట్లయింది.

## జూన్ 6న జరిగే నిరసనల్లో పాల్గొననున్న కాక్రోచ్ జనతాపార్టీ వ్యవస్థాపకుడు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం: సోషల్ మీడియాలో సంచలనం సృష్టించిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే జూన్ 6న భారత్‌కు తిరిగివస్తున్నానని, ఆరోజు జరిగే నిరసనల్లో తాను పాల్గొంటానని సోమవారం వెల్లడించారు. నీట్ పరీక్షా పత్రాల లీకేజీ విషయంపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ తన పదవికి రాజీనామా చేయాలని ఢిల్లీలో శాంతియుత నిరసన చేపడతామని పేర్కొన్నారు. ఢిల్లీలో తాను చేస్తున్న నిరసనలో విద్యార్థులు, మద్దతుదారులు పాల్గొనాలని సోమవారం ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో పిలుపునిచ్చారు. "భారత రాజ్యాంగ మార్గాన్ని అనుసరిస్తూ మనమందరం ఏకమై, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా గళం విప్పాల్సిన సమయం ఆసన్నమైంది. మనమందరం కలిసి గళం విప్పితే, వారు తప్పకుండా మన మాట వింటారు. నేను జూన్ 6వ తేదీ శనివారం ఉదయం ఢిల్లీకి చేరుకుంటాను. దయచేసి విమానాశ్రయంలో నాతో కలవండి. మనమిద్దరం కలిసి జంతర్ మంతర్ వద్ద శాంతియుత నిరసన చేపట్టేందుకు అనుమతి కోరడానికి పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్దాం" అని వీడియోలో ఆయన అన్నారు. ఆ వీడియోలో, పరీక్షలకు సంబంధించిన వివాదాలు, అంతరాయాల వల్ల విద్యార్థులు ఆందోళనకు గురయ్యారని, ప్రభుత్వం జవాబుదారీతనం వహించాలని దీప్కే ఆరోపించారు.

# ఆగస్టు 15 నుంచి సంజీవని

(మొదటిపేజీ తరువాయి)
జూన్ నాలుగు చరిత్రలో నిలిచిపోయే రోజన్నారు. రాష్ట్రంలో విధ్వంసక పాలకుల నుంచి విముక్తి కలిగిన రోజు అని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచి పేదల కోసం పని చేస్తుందన్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పులున్నా తొలి నెల నుంచే పింఛన్లు ఇస్తున్నామని, ఏడాదికి రూ.32 వేల కోట్లు ఈ పథకానికే ఖర్చు పెడుతున్నామని చెప్పారు. రాష్ట్రానికి 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, వాటిద్వారా 23 లక్షల ఉద్యోగాలు కూడా వస్తాయని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. పోలవరం ఎడమ కాలువను జూలైలోగా పూర్తి చేస్తామని తెలిపారు. తీర ప్రాంతాల్లో మత్స్యకారుల కోసం రూ.240 కోట్లతో 200 మెకనైజ్డ్ బోట్లను కూడా సబ్సీడిపై అందిస్తామన్నారు.

**గత పాలనంతా విధ్వంసం**

గత పాలనంతా విధ్వంసకరంగా సాగిందని తీవ్రస్థాయిలో చంద్రబాబు ధ్వజమెత్తారు. గత పాలకులు ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీ చేయలేదని, టిడిపి కూటమి అధికారంలోకొచ్చాక 241 కేసులు వేసినా వాటిని పరిష్కరించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. కాని డిఎస్‌సిని సైతం వివాదం చేసి రాజకీయ లబ్ది పొందాలని వైసిపి ఆలోచిస్తోందన్నారు. వైసిపి కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపేసి పొదల్లోకి విసిరేశారని, కడపకు చెందిన ఓ పాస్టర్‌ను పంపి హత్యాయత్నం డ్రామాలు ఆడారని, పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి బైకు నడుపుతూ ప్రమాదంలో చనిపోతే దానిని కూడా తమపై నెట్టడానికి ప్రయత్నించారని విమర్శించారు. కాకినాడలో వైసిపి ఎమ్మెల్సీ.... దళితుడైన డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేశారని, అలాంటి వ్యక్తిని కనీసం పార్టీ నుంచి సస్పెండ్ కూడా చేయకుండా వెనక తిప్పుకుంటు న్నారని ఎద్దేవా చేశారు. అందుకే వైసిపిని గొడ్డలి పార్టీ అంటున్నామన్నారు. ఈ సభలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పి.నారాయణ, ఎంపిలు ఉదయ్ శ్రీనివాస్, సానా సతీష్ బాబు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**కల్లుగీత కార్మికుని కుటుంబాన్ని సందర్శించిన చంద్రబాబు**

'పేదల సేవలో' కార్యక్రమం అనంతరం స్థానిక కల్లుగీత కార్మికుడు సింహాచలం నివాసాన్ని సిఎం చంద్రబాబు సందర్శించారు. ఈ సందర్భంగా రూ. నాలుగు వేలు పింఛను సొమ్మును అందజేశారు. కుటుంబ యోగక్షేమాల గురించి, కల్లుగీత వృత్తిలో ఉండే కష్ట నష్టాల గురించి సిఎం ఆరా తీశారు. తాటి చెట్టుపై నుంచి తెచ్చిన తాజా కల్లును ముఖ్యమంత్రి రుచి చూశారు.

**సిపిఎం, ప్రజా సంఘాల నాయకుల నిర్బంధం**

చంద్రబాబు పర్యటన సందర్భంగా జిల్లాలోని సిపిఎం, ఇతర ప్రజా సంఘాల నాయకులపై నిర్బంధం విధించారు. పలువురు సిపిఎం నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. సిపిఎం జిల్లా సీనియర్ నాయకురాలు బేబిరాణి, గండేపల్లి మండల సిఐటియు నాయకురాలు లలిత ఇళ్లకు సైతం పోలీసులు వెళ్లారు. విద్యార్థి సమస్యలపై సిఎంకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగా సూరిబాబు, అధ్యక్షుడు లోవరాజు, జిల్లా నాయకుడు సత్యలను అరెస్టు చేసి తుని రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కోటనందూరు మండలం సిపిఎం నాయకురాలు షేక్ పద్మను, తుని మండల నాయకుడు నక్కిళ్ల శ్రీనుని హౌస్ అరెస్టు చేశారు. ఈ నిర్బంధాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు తీవ్రంగా ఖండించారు. వినతిపత్రం ఇచ్చేందుకు అనుమతి ఇస్తామంటూ పిలిచి ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేయడం దారుణమన్నారు. అరెస్టు చేసిన వారిని సాయంకాలం విడుదల చేశారు.?




# పత్తికొండలో దోపిడీ

**- పెళ్లికి వెళ్లొచ్చేసరికి ఇళ్లు ఖాళీ ..**
**- పట్టుకోండి చూద్దాం..... పోలీసులకు దొంగల సవాల్**
**- రాత్రివేళ పోలీసు నిఘా ఏమైంది?**
**- బెంబేలెత్తి పోతున్న పత్తికొండ ప్రజలు**

కర్నూలు క్రైమ్ - సూర్య వాస్తవం

పత్తికొండ పట్టణంలో దొంగలు రెచ్చిపోతున్నారు. రాత్రి పగలు అంటూ తేడా లేకుండా ఇళ్లు గుల్ల చేస్తున్నారు. నగదు, నగలు మాయం చేస్తున్నారు. జర్నలిస్ట్ ల ఇళ్లలోకే దూరి పని కానిచేస్తున్నారు. తద్వారా పోలీసుశాఖకే సవాల్ విసురుతున్నారు. వెలుగులోకి వచ్చినవి కొన్ని చోరీలు అయితే.. రానివి చాలానే ఉన్నాయి. కొంతమంది బాధితులు పోలీసులను ఆశ్రయిస్తుండగా.. మరికొందరు మిన్నకుండి పోతున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అసలు వివరల్లోకి వెళితే...కుమారుడి పెళ్లికి వెళ్లొచ్చేసరికి దొంగలు ఇళ్లు ఖాళీ చేశారు. బంగారం, వెండి ఆభరణాలతో పాటు సుమారు రూ.2.5 లక్షల నగదుతో పరారయ్యారు. ఈ సంఘటన పత్తికొండ పట్టణంలోని స్థానిక ఎస్వీ నగర్లో చోటుచేసుకున్నది. బాధితుడు ఇస్మాయిల్ తెలిపిన వివరాల ప్రకారం... పత్తికొండ ఎస్వీ నగర్ కు చెందిన ఎస్.ఎస్ టైలర్ ఇస్మాయిల్ రెండవ కుమారుడి పెళ్ళి ఉండడంతో శనివారం సాయంత్రం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి కర్నూలు కు బయలుదేరారు. పెళ్ళి చూసుకొని తిరిగి సాయంత్రం ఇంటికి చేరుకున్న ఆయనకు తాళం పగలగొట్టిన ఇంటిని చూసి అవక్కాయ్యారు.వెంటనే పత్తికొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తెలిసినవారే రెక్కీ నిర్వహించి చోరీకి పాల్పడి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు.





# వర్షాభావ పరిస్థితులకు సిద్ధంగా ఉండండి

**- నదీ జలాల విడుదలపై ఎగువ రాష్ట్రాలతో సమన్వయం చేసుకోవాలి**
**- ప్రొరేటా ప్రకారం డ్యామ్‌ల వారీగా విడుదలపై చర్చించాలి**
**డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు ఇప్పుడే పూర్తి చేయండి : సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్- సూర్య వాస్తవం : ఎల్‌నినో ప్రభావంతో వచ్చే వర్షాకాలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని వాతావరణ శాఖ నివేదిస్తున్నందున కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి రావల్సిన నీటి వాటాలు సకాలంలో దక్కేలా చూడాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు డ్యామ్‌లు నిండిన తర్వాతే నీళ్లు వదిలే విధానాన్ని పాటిస్తే, తెలంగాణకు ఇబ్బందులు ఎదురవుతాయనీ, అందువల్ల అంతరాష్ట్ర జలాల్లో ప్రొరేటా ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటా జలాలు వచ్చేలా ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులతో ముందుగానే చర్చించి, దానికి అవసరమైన కార్యాచరణ రూపొందించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వివిధ శాఖల వర్షాకాల సన్నద్ధతపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష? సమావేశం నిర్వహించారు. మహారాష్ట్రలోని కోయనా డ్యామ్ నీటిని వంద శాతం జల విద్యుదుత్పత్తికే ఆ రాష్ట్రం వినియోగిస్తోందనీ, ఆ మొత్తం నీటిని తెలంగాణ తీసుకొని వారికి అవసరమైన విద్యుత్ మనం సరఫరా చేసే దానిపై ఆ రాష్ట్ర అధికారులతో చర్చించాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. గోదావరి నది నుంచి ఏటా స్వల్ప వ్యవధిలో వేల టీఎంసీల జలాలు సముద్రం పాలవుతు న్నాయన్నారు. గోదావరి, ప్రాణహితల వైపు నుంచి వచ్చే వరదను ఎలా మళ్లించాలనే దానిపై స్పష్టమైన విధానం రూపొందించాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిర్మించిన సీలేరు, తుంగభద్ర డ్యామ్‌ల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాపై నివేదిక ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

**డ్యామ్‌గేట్లు మరమ్మతులు పూర్తిచేయండి**

రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు. డ్యామ్‌ల నిర్వహణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో కడెం ప్రాజెక్టులో తలెత్తిన ఇబ్బం దులను ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. గేట్ల మరమ్మతులు, మెయింటెనెన్స్‌కు సంబం ధించి ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని ఆర్థిక శాఖ అధికారులు ముఖ్య మంత్రికి తెలిపారు. వచ్చే వర్షాకాలంలో ఎక్కడైనా డ్యామ్‌ల విషయంలో ఇబ్బం దులు తలెత్తితే అధికారులపై కఠిన చర్యలు తీసుకుం టామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

**పంటమార్పిడిపై రైతులకు అవగాహన కల్పించండి**

వాతావరణ శాఖ అంచనాలు, నివేదికల ఆధారంగా పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికా రులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంటల మార్పిడి, పంటల వైవిధ్యత, తక్కువ నీరు వినియోగించుకునే పంటలు, వివిధ రకాల సాగుపై రైతులకు రైతు వేదికల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. దీనికి అవసరమైతే ఏఐ టెక్నాలజీతో రూపొందించిన వీడియోలను ప్రదర్శిస్తూ, విస్తృత ప్రచారం కల్పించాలని చెప్పారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలనీ, రామగుండం ఫ్యాక్టరీ నుంచి ఉత్పత్తి అయ్యే యూరియా మొత్తం తెలంగాణకే కేటాయించేలా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు.

**గతేడాది వరద హామీలు ఏమయ్యాయి**

గతేడాది వరదల సమయంలో కామారెడ్డి, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించిన సమయంలో ఇచ్చిన హామీల అమలుపై అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఆనాటి హామీలు.. వాటి ప్రస్తుత పరిస్థితి.. ఏవైనా నెరవేరకుంటే అందుకుగల కారణాలతో సంపూర్ణ నివేదిక ఇవ్వాలని అధికారుల్ని ఆదేశించారు. హామీల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికా రులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి, పశు నష్టం వాటిల్లినప్పుడు అధికారులు తక్షణం స్పందించి, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి బాధిత కుటుంబాలకు పరిహారం అందేలా చూడాలన్నారు. వరదల సమయంలో దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మతులు, కూలిన వంతెనల స్థానంలో నూతన వంతెనల నిర్మాణం, ఇతర పనులకు విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.వెయ్యి కోట్ల నిధులను నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలని చెప్పారు.

**వాటర్ హార్వెస్టింగ్స్ ఏమయ్యాయి...**

వర్షాకాలంలో క్యూర్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో రోడ్లపై వరద నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. నీరు నిలిచే 141 ప్రదేశాలను గుర్తించి వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మించాలని గతంలో నిర్ణయించా మని, వాటి పురోగతి ఏమైందని ప్రశ్నించారు. ఇప్పటికే 11 వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పూర్తి చేశామనీ, మిగతా వాటి పనులు కొనసా గుతున్నాయని అధికారులు తెలిపారు. వాటిని యుద్ధప్రాతిపదికన చేపట్టాలనీ, పనుల పురో గతిని పైస్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షిం చాలని ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలో సమస్యల పరిష్కారానికి ముగ్గురు మున్సిపల్ కమిషనర్లు, మూడు నగరాల పోలీస్ కమిషనర్లు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.

**తాగునీటి ఇబ్బందులు రావద్దు**

వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా, హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని ఏ ప్రాంతాలోనూ తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తాగు నీరు, విద్యుదుత్పత్తి, పారిశ్రామిక అవసరాలకు నీటి కేటాయింపులను ఎప్పటికప్పుడు సమీక్ష?ంచాలని చెప్పారు. విద్యుత్ శాఖ వర్షాకాలానికి అవసరమైన సామగ్రిని ముందుగానే సమీకరించుకోవాలనీ, గాలిదు మారాలు, భారీ వర్షాలతో ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నపుడు, లైన్లు తెగిపోయి సరఫరా నిలిచినప్పుడు తక్షణమే స్పందించి మరమ్మతులు పూర్తి చేసి సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. జిల్లాల స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలు నిర్ణీత సమయంలో భేటీ అవుతూ, పరిస్థితులను సమన్వయం చేసుకుంటూ ఉండాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, డీజీపీ సి.వి.ఆనంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు సందీప్ కుమార్ సుల్తానియా, వికాస్ రాజ్, దాన కిశోర్, టి.కె.శ్రీదేవి, ఏ.వి.రంగనాధ్, నవీన్ మిట్టల్, సురేంద్ర మోహన్, క్రిస్టినా జోంగ్తూ, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనర్లు ఆర్.వి.కర్ణన్, సృజన, వినయ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యతోనే సమాజ ప్రగతి సాధ్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**
**- తడ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా "బడిపిలుస్తోంది" కార్యక్రమం**
**- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచేందుకు అవగాహన**
**- విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ విద్యే బలమైన పునాది అని ఎమ్మెల్యే పిలుపు**
**- తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచన**






పెళ్లకూరు - సూర్య వాస్తవం: ప్రభుత్వ విద్య బలోపేతం కావడం ద్వారానే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలదని సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. తడ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "బడిపిలుస్తోంది" కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం మెరుగైన మౌలిక వసతులు, డిజిటల్ తరగతి గదులు, శుద్ధమైన తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజన పథకం వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, విద్య ద్వారానే వ్యక్తిగతంగా మరియు సామాజికంగా అభివృద్ధి సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు "బడిపిలుస్తోంది" కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యే సమాన అవకాశాలకు, సమాజ ప్రగతికి బలమైన పునాదిగా నిలుస్తుందని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మలేరియా అవగాహన, ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



**పులివెందుల రూరల్ - సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాన్ని పురస్కరించుకుని, అలాగే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ర్యాలీ నిర్వహించారు. నగరిగుట్ట వైద్యాధికారి డాక్టర్ స్నేహ ప్రతిష్య, బాకరాపురం వైద్యాధికారి డాక్టర్ శాంత కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఆరోగ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ స్నేహ ప్రతిష్య, డాక్టర్ శాంత కుమార్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని, వర్షాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో దోమలు ప్రబలకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నిల్వ నీటి ద్వారానే మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకర జ్వరాలు వ్యాప్తి చెందుతాయని హెచ్చరించారు. పొగాకు రహిత సమాజం: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ... ధూమపానం, పొగాకు నమలడం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయని చెప్పారు. యువత ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. ఉచిత వైద్య సేవలు: ప్రభుత్వ ఆసుపత్రులలో మలేరియా నిర్ధారణ పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా లభిస్తాయని, జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.

**దోమల నివారణ చర్యలు:**

మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ... జూన్ నెలను మలేరియా వ్యతిరేక మాసంగా పాటిస్తున్నామని, ఇందులో భాగంగా ప్రతి శుక్రవారం 'డ్రైడే' గా పాటించి ఇంట్లోని నీటి తొట్టెలు, కూలర్లు, పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకోవాలని సూచించారు.

**నిఘా, స్ప్రేయింగ్:**

దోమల లార్వాలను అంత మొందిం చేందుకు యాంటీ-లార్వా ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. రాత్రి వేళల్లో దోమతెరలు వాడటం ద్వారా మలేరియా బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని సిద్దయ్య తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సతీష్ కుమార్, సూపర్‌వైజర్ కృష్ణవేణి, పొగాకు నియంత్రణ కౌన్సిలర్ సుమలత, టీబీ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, ఐసీటీసీ కౌన్సిలర్ బాబా వల్లీ, వెంకటసుబ్బయ్య, స్నేహిత అమృత హస్తం రాజు , ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షంలోనూ కొనసాగిన పింఛన్ పంపిణీ

**- పాల్గొన్న టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి**





**పులివెందుల - సూర్య వాస్తవం :** వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, సోమవారం పులివెందుల మున్సిపాలిటీ, పెద్దకొండప్ప కాలనీ పరిధిలోని భేతెల్ చర్చి లైన్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందజేసిన బీటెక్ రవి. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నెలలో ఒకటో తారీకు ని ఖచ్చితంగా ప్రతి ఇంటికి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు కానీ ప్రభుత్వ ఉద్యోగస్తులకు కానీ నెలకు జీతము సరిగా ఇచ్చే వారు కాదని కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి మరియు పెన్షన్ దారులకు ఒకటవ తారీకు ఉదయాన్నే వారి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఇది కూటమి ప్రభుత్వం పేద ప్రజల పట్ల ఉన్న శ్రద్ధ అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒక సంవత్సరానికి 33 ,000 వేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టి పెన్షన్ ఇవ్వడం జరగడం లేదని ఒక్క మన ఆంధ్రప్రదేశ్లో మాత్రమే కూటమి ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్క పేద ప్రజలకి అందించడం జరిగిందని గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేశారని కానీ నేడు కూటమి ప్రభుత్వం వాటన్నిటినీ అధిగమించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తున్నారని అభివృద్ధిలో ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి, నల్లాగారి భాస్కర్ రెడ్డి ,తుమ్మలపల్లె ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యదవ్ రాష్ట్ర హజ్ ఉ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాష ,జనసేన భరత్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మారెడ్డి లతా రెడ్డి**



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల టీడీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి సుమారు రూ. 23,33,409 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప భరోసానిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించడమే లక్ష్యమని ఆమె ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం పట్ల లబ్ధిదారులు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ, సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందేలా చొరవ చూపిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయస్థాయి ఫుట్బాల్ జట్టుకు ఎంపికైన చెట్నేపల్లి యువకుడు



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మండలం చెట్నేపల్లి గ్రా మానికి చెందిన గద్దల హేమంత్ తండ్రి గద్దల రమణ.ఆర్డీటీ ఫుట్బాల్ అసోసియే షన్ ద్వారా విజయవాడలో జరిగే అండర్ 21 జాతీయ ఫుట్బాల్ సె ల క్షన్ కు అనంతపురం జిల్లా నుండి ముగ్గురు,మిగిలిన జిల్లాల నుండి 60మంది పాల్గొనడం జరిగింది.అం దులో అనంతపురం నుండి గద్దల హేమంత్ జాతీయ ఫుట్బాల్ జట్టు కు ఎంపికైనట్లు ఎస్ఏ ఏపీ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్) సోమ వారం వెల్లడించింది.హేమంత్ కు చి న్ననాటి నుండే క్రీడల పట్ల ఆసక్తి ఉండడం వల్ల ఫుట్బాల్ ఆటలో ఆర్ డి టి ఫుట్బాల్ అసోసియేషన్ లో స భ్యత్వం పొందాడు.తద్వారా మదనపల్లిలో విన్నర్స్ ట్రోఫీ, రేణిగుంటలో రన్నర్ ట్రోఫీ, పత్తికొండలో రన్నర్ ట్రోఫీ,కడపలో రన్నర్ ట్రోఫీ, సౌత్ జోన్ యూనివర్సిటీకి, కర్ణాటక యునైటెడ్ ఎఫ్‌సి వైట్ ఫీల్డ్ క్లబ్‌కి, విశాఖపట్నం స్టేట్ సెలక్షన్ టీంకు ఎంపిక కావడం జరిగింది.ప్రస్తుతం హేమంత్ తిరుపతిలోని ఎస్వీ ఇంజ నీరింగ్ కాలేజ్ లో బీటెక్ చదువు తూ జాతీయస్థాయి ఫుట్బాల్ జట్టు కు ఎంపికైనందుకు అతని తల్లితండ్రులు ఆనంద పరవశం చెందారు. తన గ్రామానికి మంచి పేరు గుర్తిం పుని తీసుకొచ్చినందుకు హేమంత్‌ని వారి తల్లిదండ్రులని గ్రామస్తులు అభినందించారు.

## శతాబ్ది బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న గూగూడు కుళ్ళాయి స్వామి క్షేత్రం

**- బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే శ్రావణి సమీక్ష**

**- విస్తృత ఏర్పాట్లకు ఆదేశాలు**



**నార్పల - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా నార్పల మండలం గూగూడు గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గూగూడు కుళ్ళాయి స్వామి దేవస్థానం శతాబ్ది బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. 2026 జూన్ 17 నుండి జూన్ 29 వరకు అత్యంత వైభవంగా జరగనున్న ఈ ఉత్సవాల ఏర్పాట్లపై స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు.

ఈ వందేళ్ల పండగను (శతాబ్ది బ్రహ్మోత్సవాలు) పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడా లని ఆమె అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్టీసీ, విద్యుత్, ఆరోగ్య శాఖల అధికారులు ఒకరికొకరు సమన్వయంతో పనిచేయాలి. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు, చలువ పందిళ్లు, తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేయాలి. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా పార్కింగ్ స్థలాలను ముందే కేటాయించాలని సూచించారు. ఉత్సవాల రోజుల్లో భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున గట్టి పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయాలని ఆదే శించారు. గూగూడు కుళ్ళాయి స్వామి క్షేత్రం హిందూ-ముస్లింల సామరస్యానికి, మత సమైక్యతకు నిలువెత్తు రూపంగా నిలు స్తోంది. ఇక్కడి బ్రహ్మోత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక నుండి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తారు.

## ఘనంగా పింఛన్ల పంపిణీ

**- లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే జేసీ అశ్మిత్ రెడ్డి**



**తాడిపత్రి- సూర్య వాస్తవం :** పట్టణంలోని శ్రీరాములు పేట, సుంకులమ్మ పాలెం లలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అశ్మిత్ రెడ్డి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు. పింఛన్లు అందజేసే సమయంలో ఎమ్మెల్యే లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించి, వారి ఆరోగ్య పరిస్థితిని, స్థానిక సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందిస్తున్న వివిధ పథకాలను, వాటి ప్రయోజనాలను ఈ సందర్భంగా ఆయన ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమికి సంబంధించిన పట్టణ నాయకులు, కార్యకర్తలు, జేసీ అభిమానులు, అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరితో పాటు మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పలువురుని పరామర్శించిన ఎంపీ



**సింహాద్రిపురం- సూర్య వాస్తవం :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అన్యాయాలను, అక్రమాలను ఎదుర్కొని పార్టీ అండగా నిలబడుతుందని పార్టీ నేతలలో ఎంపీ అవినాష్ రెడ్డి భరోసా నింపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సింహాద్రిపురం మండలంలోని వైఎస్ ఆర్ కాగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం పులివెందుల నియోజకవర్గం ప్రెసిడెంట్ మూల్లా బషీర్ ఇటీవల బెంగళూర్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతని నివాసం వెళ్లి కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ వైఎస్ అవినాశ్ రెడ్డి విశయం తెలుకొని పరామర్శించారు ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుంటూ అదేరపడవద్దు పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. వాటిలో భాగంగా వి సుదర్శన్ రెడ్డి కుమారుడు బబ్లు వివాహం ఇటీవల జరింది. వారి ఇంటి వద్దకు వెళ్లి నూతన ఆ దంపతులను ఆశీర్వదించారు. అలాగే కె నజీర్ కిడ్నీ సమస్యతో బాధ పడుతుంటే ఆయన్ను పరామర్శించారు . అనంతరం పైడి పాలెం లో వైసిపి కార్యకర్త మరణించారు. ఆ కుటుంబాన్ని పరమర్శించరు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి

పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేందుకు వైఎస్ జగన్ 'జగన్ 2.0' పేరుతో కార్యకర్తలకు అండగా ఉండేలా కీలక నిర్ణయాలు తీసుకు న్నారని, ఎవరు అధైర్యపడవద్దు రాబోయే కాలం మనదే అని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని దిశా నిర్దేశం చేస్తూ పలువురిని ఆప్యాయంగా పలకరిస్తూ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల ఇంచర్జ్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామమోహన్ రెడ్డి ( బాబు వైసిపి శ్రేణులు కిషోర్ రెడ్డి , అరవిందనాత రెడ్డి రాజగోపాల్ రెడ్డి సర్పంచ్ రామమోహన్ ఎంపీటీసీ జాఫర్ ముల్లా ముజ్బుర్ తది తరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలు



గార్లదిన్నె- సూర్య వాస్తవం : అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండల కేంద్రంలో ఇందిరమ్మ కాలనీ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఉమ్మడి అనంతపురం జిల్లా ఏ డి సి సి బ్యాంకు చైర్మేన్ ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, సీనియర్ నాయకుడు గౌస్ ముద్దిన్, చేతుల మీదుగా వృద్ధులు వితంతువులకు ఉదయం 7 గంటలకే ఇంటింటికి వెళ్ళి పెన్షన్ లు లబ్ధిదారులకు అందజేశారు .కూటమి ప్రభుత్వం తీసుకున్న పెన్షన్ పెంపు నిర్ణయం వృద్ధులు వితంతువులకు గొప్ప వరంగా భావిస్తున్నారు అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొనారు .

# వికసిత్ భారత్ సాధనలో యువత పాత్ర కీలకం

– యువజన జాగృతి సొసైటీ వ్యవస్థాపకులు వెంకటేష్




**కూడేరు – సూర్య వాస్తవం :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశయమైన 'వికసిత్ భారత్–2047' సాధనలో యువత పాత్ర అత్యంత కీలకమని యువజన జాగృతి సొసైటీ వ్యవస్థాపకులు వెంకటేష్ పిలుపునిచ్చారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 'మేరా యువభారత్' ఆధ్వర్యంలో స్థానిక కూడేరు సమీపంలోని ఎస్సార్ కళాశాలలో గత నెల 28 నుండి ఈ నెల 1వ తేదీ వరకు నిర్వహించిన "యూత్ క్లబ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం" ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

**నాయకత్వ లక్షణాలు.. సామాజిక సేవ:**

యువత కేవలం చదువులకే పరిమితం కాకుండా సామాజిక సేవపై ప్రత్యేక దృష్టి సారించాలని వెంకటేష్ కోరారు. గ్రామస్థాయిలో యువజన సంఘాల ఏర్పాటు, సంస్థాగత నిర్మాణం ద్వారా యువతలో అద్భుతమైన నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావడానికి యువతకు ఇదొక గొప్ప అవకాశమని అన్నారు.?రాజకీయాల్లోకి యువత రావాలి: ఎటువంటి రాజకీయ నేపథ్యం లేని సాధారణ కుటుంబాల నుంచి వచ్చే యువత సైతం లీడర్షిప్ తీసుకుని రాజకీయాలలో కీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజం, దేశ ప్రగతి కోసం యువత తమ వంతు పాత్ర పోషించాలని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపునకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్పందించాలన్నారు.

**ఉత్తమ యువతకు సన్మానం:**

కార్యక్రమం ముగింపు సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన ఉత్తమ యువతను, నిర్వాహకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త మనోహర్, మేరా యువభారత్ వాలంటీర్లు జ్ఞానేశ్వర్, కృష్ణవంశీ మరియు కళాశాల విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేఎన్‌పల్లి ఎస్సీ కాలనీలో నరకప్రాయం

-- డ్రైనేజీ లేక రోగాల బారిన పడుతున్న జనం!



**మడకశిర – సూర్య వాస్తవం :** మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం పరిధిలోని కేఎన్‌పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో ప్రభుత్వం సీసీ రోడ్లు వేసినప్పటికీ, వాటికి అనుబంధంగా సరైన డ్రైనేజీ సౌకర్యం కల్పించకపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇళ్ల ముందే మురికి నీరు నిలిచిపోయి, తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ఈ నిల్వ నీటి కారణంగా దోమలు విపరీతంగా పెరిగిపోయి కాలనీవాసులు మలేరియా, డెంగ్యూ వంటి రోగాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఈ అపరిశుభ్ర వాతావరణం వల్ల నిరంతరం అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు.

**పట్టించుకోని అధికారులు**

ఈ సమస్యపై కాలనీవాసులు పలుమార్లు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులను సంప్రదించి, తమకు న్యాయం చేయాలని వేడుకున్నా ఎవరూ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులు, గెలిచిన తర్వాత తమ సమస్యలను గాలికొదిలేశారని కాలనీవాసులు వాపోతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి, కేఎన్‌పల్లి ఎస్సీ కాలనీలో తక్షణమే డ్రైనేజీ కాల్వల నిర్మాణం చేపట్టి, మురికి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, అలాగే నిలిచిన నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించి తగిన పారిశుధ్య చర్యలు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# యాదవులకు రాజ్యసభ సీటు కల్పించాలి

- యాదవుల విజ్ఞప్తి
- నారాలోకేష్ యువగళంలో ఇచ్చిన హామీ నెరవేర్చాలి
- యాదవ సోదరుల లక్ష్యం





**పామిడి –సూర్యవాస్తవం:** ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మడకశిర తిప్పేస్వామికి రాజ్యసభ సీటు కేటాయించాలని యాదవ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఉమ్మడి అనంతపురంజిల్లా యాదవ యువజన, ఉద్యోగ, విద్యార్థి, సామాజిక సంఘాల నాయకులు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, యువనాయకుడు,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌కి వినతిపత్రం సమర్పిస్తూ మడకశిరకు చెందిన సీనియర్ నాయకులు, పార్టీవిధేయులు తిప్పేస్వామికి రాజ్యసభ సీటు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం మండలంలోని టిడిపి యాదవనాయకులు మాజీ ఉప మండలాధ్యక్షుడు పెరమ సాని రామాంజనేయులు, రంగస్వామి, ఓబులకృష్ణయ్య, నరసింహులు, పోతులఓబులయ్య, దశరథ, రవికుమార్ తదితరులు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో యాదవ సామాజిక వర్గం తెలుగుదేశం పార్టీకి అత్యంత బలమైన అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.



రాయలసీమలో యాదవులు సుమారు 70శాతం నుండి 80శాతం వరకు తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఓట్లు వేస్తూ, పార్టీ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ పరిధిలోని 8 పార్లమెంట్ స్థానాలు, 52 అసెంబ్లీ స్థానాల గెలుపులో యాదవ సామాజిక వర్గం కీలక శక్తిగా పనిచేస్తోందని అభిప్రాయపడ్డారు. టిడిపి పట్ల అపారమైన విశ్వాసం, విధేయత కలిగిన యాదవ సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పించడం అత్యసరమని పేర్కొన్నారు. అందులో భాగంగా రాయలసీమ ప్రాంతం నుంచి యాదవ సామాజిక వర్గానికి రాజ్యసభ స్థానం కేటాయించి, తిప్పేస్వామికి అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ అధిష్టానాన్ని వినమ్రంగా కోరుతున్నామన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా యాదవసంఘాల ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేసిన సమయంలో నారా లోకేష్ యాదవ సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తామని, పార్లమెంట్ లేదా రాజ్యసభ స్థాయిలో అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఈసందర్భంగా గుర్తు చేశారు. అందులో తిప్పేస్వామి మూడు పర్యాయాలు శాసన మండలి సభ్యులుగా సేవలందించడంతో పాటు, వెనుకబడిన తరగతుల శాసనసభ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి అనంతపురంజిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేసి జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా రాజకీయ, సామాజిక పరిస్థితులపై సంపూర్ణ అవగాహన కలిగిన నాయకుడిగా, ప్రజల్లో సుపరిచితుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యాదవ సామాజిక వర్గం అత్యధిక శాతం తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. యాదవ నాయకులు, కార్యకర్తలు పార్టీ విజయానికి కీలకంగా పనిచేస్తూ, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లడంలో ముందుంటున్నారని తెలిపారు. పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా విధేయుడిగా సేవలందిస్తున్న మడకశిర నాయకుడు తిప్పేస్వామికి రాజ్యసభ సీటు కేటాయించడం ద్వారా యాదవ సామాజిక వర్గానికి సముచిత గౌరవం లభించడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది యాదవ కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నింపినట్లవుతుందని వారు అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం యాదవ సామాజిక వర్గం పార్టీ పట్ల చూపుతున్న నిబద్ధత, విశ్వాసం మరియు సేవలను గుర్తించి, రాబోయే రాజ్యసభ నామినేషన్లలో తిప్పేస్వామికి అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో కూడా యాదవ సమాజం తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# పొగాకు పదార్థాల వాడకం ఆరోగ్యానికి హానికరం

- డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతకుమార్




**పులివెందుల– సూర్య వాస్తవం :** పొగాకు పదార్థాల వినియోగం అనేక ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతుందని, ప్రజలు పొగాకు అలవాట్లకు దూరంగా ఉండాలని నగరిగుట్ట, బాకారాపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతకుమార్ సూచించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పులివెందుల ప్రాంత ప్రభుత్వ పొగాకు నివారణ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని పాత ప్రాంతీయ ఆసుపత్రి నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతకుమార్, పొగాకు నివారణ విభాగం కౌన్సిలర్ సుమలత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు, నోటి క్యాన్సర్ వంటి అనేక ప్రమాదకర వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. యువత పొగాకు ఉత్పత్తుల పట్ల ఆకర్షితులు కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు మానేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పొగాకు నివారణ కేంద్రాల ద్వారా కౌన్సిలింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ప్రజలకు పొగాకు వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి అవగాహన కల్పించారు. యువత భవిష్యత్తు కోసం పొగాకు రహిత సమాజం నిర్మిద్దాం అనే నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ, ఎస్‌టీఐ,టీబీ కౌన్సిలర్లు, వెంకటసుబ్బయ్య, బాదల్ వలి, భాగ్యలక్ష్మి, సబ్ యూనిట్ అధికారులు సతీష్ కుమార్, సిద్దయ్య, ఏఎన్ఎం సూపర్‌వైజర్ కృష్ణవేణి, సీడీఎస్ మేనేజర్ వల్లి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- మర్తాడు కోటంక చెరువులకు సాగునీరు అందించేందుకు శాశ్వత పరిష్కార దిశగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ




**గార్లదిన్నె – సూర్య వాస్తవం :** ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి తో కలిసి గార్లదిన్నె మండలంలోని మర్తాడు, కోటంక చెరువులకు సాగునీరు అందించేందుకు శాశ్వత పరిష్కార మార్గాలపై క్షేత్రస్థాయిలో విస్తృత పరిశీలన చెప్పటిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. ఈ సందర్భంగా కూడేరు సమీపంలోని నారాయణ రెడ్డిపల్లి వయా ఫారెస్ట్ ప్రాంతం నుంచి రేమాకుల కుంట ద్వారా మర్తాడు లోని బ్రాహ్మణపల్లి చెరువుకు నీటిని తరలించే ప్రతిపాదిత మార్గాన్ని అధికార బృందంతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే సంకల్పంతో ఫారెస్ట్ ప్రాంతంలో దాదాపు 10 కిలోమీటర్ల మేర ప్రయాణించి, అక్కడి భౌగోళిక పరిస్థితులు, నీటి వనరులు, సహజ జల ప్రవాహ మార్గాలు, చెరువులకు నీటిని తరలించే అవకాశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఈ ప్రాజెక్టు అమలులో భాగంగా సుమారు 7 కిలోమీటర్ల మేర కాలువ నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని, ఇందుకు సుమారు రూ. 2.5 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు ప్రాథమికంగా ఎమ్మెల్యేకు వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయి సాంకేతిక అంచనాలు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక డిపిఆర్ వ్యయ వివరాలను సిద్ధం చేసి త్వరితగతిన సమర్పించాలని అధికారులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశించారు. మర్తాడు, కోటంక ప్రాంత రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, రైతుల అభ్యున్నతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు అధికారులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు నిదర్శనం ఎన్టీఆర్ భరోసా

- లబ్ధిదారులకు ఆర్థిక భరోసా అందిస్తున్న కూటమి ప్రభుత్వం : గోను బాబు
- వృద్ధులు, దివ్యాంగులకు ఆర్థిక అండగా ఎన్టీఆర్ భరోసా



**నాయుడుపేట– సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలోని భీమవరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పథకం కింద లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) డైరెక్టర్ గోను బాబు పాల్గొని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా గోను బాబు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎన్టీఆర్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్లు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడంలో సామాజిక పెన్షన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ జీవనోపాధికి ఈ పెన్షన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, గ్రామ సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీదొన రామేశ్వరునికి ప్రత్యేక పూజలు



**శింగనమల– సూర్య వాస్తవం :** సింగనమల మండలం చిన్న జలలాపురం గ్రామంలో వెలిసిన శ్రీ ధోన రామేశ్వర స్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుబ్బరంగయ్య స్వాములు వారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకరణ చేసి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదము, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అటల్ బిహారి వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు ప్రతి ఒక్కరు ఆహ్వానితులే

**- నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి నాయకులు తరలి రావాలి**

**- బీజేపీ తాలూకా అధ్యక్షుడు నవీన్**



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందులలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి విగ్రహావిష్కరణ మహోత్సవానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని పులివెందుల బిజెపి తాలూకా అధ్యక్షుడు నవీన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశం కోసం అంకితభావంతో సేవలందించిన మహానేతకు ఘన నివాళిగా నిర్వ హిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజలు, యువత, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయవల సిందిగా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నట్లు ఆయన పిలుపునిచ్చారు. 6 తేదీ సాయంత్రం 04:00 బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో విగ్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, బిజెపి నాయకులు, హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కూటమి నాయకులు, బిజెపి నాయకులు తప్పక విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## మంత్రి ఇలాక లోనే గుంతలమయమైన కూడేరు

**-సింగంపల్లి రోడ్డు పట్టించుకోని అధికారులు**



కూడేరు - సూర్య వాస్తవం : గత కొన్నేళ్లుగా మరమ్మతులు లేకపోవడంతో రోడ్డంతా కంకర తేలి పెద్ద పెద్ద గుంతలుగా మారింది. రోడ్డు మార్గంలో ఉన్న కల్వర్టులు సైతం పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. కంకర తేలిన రోడ్డుపై ప్రయాణిస్తూ వాహనదారులు కిందపడి తీవ్ర గాయాలపాలవుతున్నారు. కూడేరు నుంచి సింగంపల్లికి కేవలం 6 కిలోమీటర్ల దూరం మాత్రమే. ఈ రోడ్డు గనుక బాగుపడితే ఆత్మకూరు మండల కేంద్రానికి వెళ్లే ప్రయాణికులకు దూరం, సమయం చాలా వరకు తగ్గుతాయి. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌పైనే ఆశలు ఈ రోడ్డు ఉరవకొండ, రాప్తాడు నియోజకవర్గాల మధ్య ఉండటంతో గత పాలకులు దీనిపై సరైన శ్రద్ధ పెట్టలేదు. కూటమి ప్రభుత్వంపై ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుండటంతో స్థానికుల్లో ఆశలు చిగురించాయి. నిధుల మంజూరుకై స్థానిక ఆర్థిక శాఖ మంత్రి మరియు ఉరవకొండ ఎమ్మెల్యే అయిన పయ్యావుల కేశవ్ గారు ప్రత్యేక చొరవ తీసుకుని, ఈ 6 కిలోమీటర్ల రోడ్డు పనులకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని కూడేరు, సింగంపల్లి గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## క్లీన్ స్వీపర్ కార్యక్ర మం



గుత్తి - సూర్య వాస్తవం : గుత్తి అర్బన్ ఆంధ్రప్రదేశ్ రా ష్ట్ర ప్రభుత్వం అదేశాల మేర కు క్లీన్ స్వీపర్ కార్యక్రమం లో భాగంగా మున్సిపాలిటీలో పెద్ద కాలువల యందు పా రిశుధ్య పనులను తనిఖీ చేసి న మున్సిపల్ కమీషనర్ బి. జబ్బార్ మియా రెండవ వారం షెడ్యూలులో భాగంగా కాలువలలో మురుగు నీరు, చెత్త చెదారాలను ఎత్తివేయు ప్రత్యేక డ్రైవ్ నిర్వహణలో మున్సి పాలిటీలో గల అన్ని వార్డులలో పారిశు ధ్య పనులను చేపట్టి సీజనల్ వ్యాదులు రాకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృ ష్టిలో ఉంచుకుని మున్సిపల్ వర్కర్ల ద్వారా, జేసిబిల ద్వారా శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నా కమీషనర్ బి.జబ్బార్ మియా తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ భాషా, శానిటేషన్ సెక్రెటరీలు, వర్కర్లు పాల్గొన్నారు.

## వైసీపీవి నిరాధార ఆరోపణలే

**- జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి జబీవుల్లా**





**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం :** కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని ఓర్వలేకే వైసీపీ విమర్శలు చేస్తోందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి పీఏ కెఎన్ఆర్ ఆర్థిక లావాదేవీలపై అనుమానాలు ఉన్నాయని, సమగ్ర విచారణ అవసరమని తెలిపారు. గత వైసీపీ పాలనలో లిక్కర్ స్కామ్ ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ విమర్శలు చేయడం తగదని అన్నారు.

# వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం ధ్వంసం వెనుక
# కుట్రకోణం ఉందేమో విచారణ జరపండి

- బీజేపీ, టిడిపి, జనసేన ప్రభుత్వంలో ప్రతిపక్ష నేతల విగ్రహాలకు, ఆస్తులకు రక్షణ లేదా?
- ప్రభుత్వమే నూతన విగ్రహం ఏర్పాటు చేయాలి
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందరికి నాయకుడు కేవలం ఒక పార్టీకి పరిమితమైన నాయకుడు కాదు
- నిందితుడైన జంబులయ్యకు స్థానిక అధికార పార్టీ నాయకులతో కానీ, వైసీపీ నాయకులతో కానీ ఏమైనా సంబంధాలు ఉన్నాయా? విచారణ జరుపండి
- కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు న్యాయవాది డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి ఆగ్రహం





**నంద్యాల- సూర్య వాస్తవం:** నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్‌లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని పట్టపగలు ధ్వంసం చేయడం అత్యంత దారుణమని, ఇది కేవలం ఒక వ్యక్తి చేసిన పని కాదని, దీని వెనుక పెద్ద రాజకీయ కుట్ర దాగి ఉందని కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, న్యాయవాది డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి తీవ్రంగా ఆరోపించారు. సోమవారం నంద్యాల పట్టణములో శ్రీనివాస సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల డిసిసి అధ్యక్షులు, న్యాయవాది గార్లపాటి మద్దులేటి స్వామి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘటనకు పాల్పడిన వారితో పాటు, వారి వెనుక ఉండి నడిపించిన వారిని కూడా వెంటనే అరెస్టు చేయాలని, ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యలాగా ఉందని,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతిపక్ష నాయకుల విగ్రహాలను, ఆస్తులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం ఎక్కువైందని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని,ముఖ్యంగా నిందితుడైన జంబులయ్యకు స్థానిక అధికార పార్టీ నాయకులతో కానీ, వై సి పి నాయకులతో కానీ ఏమైనా సంబంధాలు ఉన్నాయా? ఘటనకు ముందు అతను ఎవరెవరితో మాట్లాడాడు? అనే విషయాలు బయటకు రావాలంటే అతని కాల్ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని వారు డిమాండ్ చేశారు.

నడిరోడ్డుపై, పట్టపగలు విగ్రహంపై దాడి జరుగుతుంటే చూస్తూ ఉండిపోయిన పోలీసు అధికారులపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలను కాపాడలేని పోలీసులు ప్రజా రక్షణ ఎలా చేస్తారని ప్రశ్నించారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు కేవలం ఒక పార్టీకి పరిమితమైన నాయకుడు కాదని, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలతో కులమతాలకు అతీతంగా ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత అని గుర్తుచేశారు. అలాంటి నాయకుడి విగ్రహాన్ని అవమానించడం తెలుగు ప్రజలందరినీ అవమానించడమేనని అన్నారు. ధ్వంసమైన పాత విగ్రహం స్థానంలో ప్రభుత్వమే తన సొంత ఖర్చులతో, అత్యంత ప్రతిష్టాత్మకంగా కొత్త విగ్రహాన్ని తక్షణమే పునఃప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి, అసలైన సూత్రధారులనుపట్టుకోవాలని లేని పక్షములో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల టౌన్ అధ్యక్షుడు దాసరి చింతలయ్య, సీనియర్ నాయకులు వాసు,చింతల మోహన్ రావు,నంద్యాల ఇంచార్జి చాకలి పుల్లయ్య,బనగానపల్లి ఇంచార్జి బాల పుల్లయ్య, ఆళ్లగడ్డ ఇంచార్జి బర గొడ్ల హుస్సేన్ బాషా,నందికొట్కూరు ఇంచార్జి తేనె నాగరాజు, సేవాదళ్ రాష్ట్ర నాయకులు జయలక్ష్మి, మస్తాన్, డోన్ మండల అధ్యక్షులు పఠాన్ హుస్సేన్, బేతంచెర్ల మండల అధ్యక్షులు ధోని రామాంజనేయులు, ప్యాపిలి మండల అధ్యక్షులు శనగల మహేంద్ర నాయకులు సిరివెళ్ళ రామకృష్ణ,భాష,బాలకృష్ణ, సికిందర్, అబ్రహం, రియాజ్, బిసి సెల్ మద్దిలేటి, రామానాయుడు, సాయి, చందు, చగలమారి బాషా, రూపమ్మ, హమీద్, ఆనంద్ రావు, సలాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పంపిణీ చేసిన మాజీ మండల కన్వీనర్ ముసల్ రెడ్డి



**పామిడి- సూర్య వాస్తవం :** స్థానిక మండల పరిధిలో పొగురూరు గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ చేసే కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మండల కన్వీనర్ చేతుల మీదుగా విధంగా వివిధ రకాల పెన్షన్ 4000 నుంచి 15000 రూపాయల వరకు భరోసా పథకం కింద పెన్షన్ పంపిణీ చేయడం మన ప్రభుత్వం పేదలకు ఇస్తున్నటు వంటి గొప్ప భరోసా అని, ప్రతి నెల ఒకటో తారీఖున ఉదయమే పెన్షన్ కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నదని, ఎంతోమంది తమ జీవనోపాధికి, జీవనానికి ఆసరాగా పెన్షన్ ఉపయోగపడుతున్నదని, ప్రజల సంక్షేమం కోసమే నిత్యం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలియజేశారు. గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ కొరకు ఎంతో ఖర్చు పెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- గ్రామాలను సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకెళ్తాం**

**- ముసల్ రెడ్డిపల్లెలో బోర్‌వెల్‌ను ప్రారంభించిన బీటెక్ రవి**



వేంపల్లె - సూర్య వాస్తవం: వేంపల్లె మండలంలోని ముసల్ రెడ్డిపల్లె గ్రామంలో నూతనంగా వేసిన బోర్ వెల్ ను పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడానికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ముసల్ రెడ్డి పల్లె ప్రజలు ఎదు ర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించే దిశగా ఈ బోర్ వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది గృహ అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడమే తమ ప్రాథమిక లక్ష్యమని, అభివృద్ధి పనుల్లో ఎటువంటి రాజీ పడకుండా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకెళ్తామని బీటెక్ రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి రెడ్డి, రాముని రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ అసెంబ్లీ షబ్బీర్, దేవల చంద్రశేఖర్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## 25వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**రాయచోటి-సూర్య వాస్తవం:** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం 25వ వార్డ్ మాజీ కౌన్సిలర్ సయ్యద్ రియాజ్, జనార్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కు అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి పెన్షన్ ఇప్పిచ్చే కార్యక్రమం చేపడతామని మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. వార్డు సమస్యలు ఏదైనా ఉంటే తనకు తెలియజేస్తే మంత్రి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించు టకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ దారులు, తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపై వైసీపీ అసత్య ప్రచారం చేస్తోంది

**- కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి**



**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామకాల విషయంలో వైసీపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం,విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ మెగా డీఎస్సీ ద్వారా భారీ స్థాయిలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారు. ఈ ప్రక్రియను స్వాగతించాల్సిన ప్రతిపక్ష వైసీపీ రాజకీయ లబ్ధి కోసం ప్రజల్లో అపోహలు సృష్టిస్తోందని విమర్శించారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ఇప్పుడు మెగా డీఎస్సీపై విమర్శలు చేయడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నియామక ప్రక్రియను నిర్వహించిందని, అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుందని తెలిపారు.

# ఇది ప్రీ రిలీజ్ ఈవెంట్ లా లేదు...

# 'పెద్ది' సక్సెస్ మీట్‌లా ఉంది: విజయవాడలో రామ్ చరణ్

**విజయవాడలో అట్టహాసంగా జరిగిన 'పెద్ది' ప్రీ రిలీజ్ వేడుక**
**పదేళ్లకొకసారి వచ్చే కథ 'పెద్ది' అని రామ్ చరణ్ అభివర్ణన**
**అభిమానుల కోసమే సినిమాలు చేస్తున్నా, అవసరమైతే రక్తం చిందిస్తా అన్న చరణ్**
**దర్శకుడు బుచ్చిబాబు భవిష్యత్తులో దేశంలోనే టాప్ డైరెక్టర్‌గా నిలుస్తారని జోస్యం**
**హీరోయిన్ జాన్వీ కపూర్‌పై ప్రశంసలు, శ్రీదేవి కంటే పెద్ద స్టార్ అవ్వాలని ఆకాంక్ష**
**సినిమా కమర్షియల్ కాదు, ఎమోషనల్ డ్రామా అని స్పష్టం చేసిన బుచ్చిబాబు**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, యువ దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో రూపుదిద్దుకుంటున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'. రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక సోమవారం విజయవాడలో అశేష జనవాహిని మధ్య అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో రామ్ చరణ్ మాట్లాడుతూ భావోద్వేగ ప్రసంగంతో అభిమానులను ఉత్తేజపరిచారు.



విజయవాడలో ఈ వేడుక ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లా కాకుండా, సక్సెస్ మీట్‌లా ఉందని చరణ్ వ్యాఖ్యానించారు. అభిమానుల ఉత్సాహం, ప్రేమ చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. "విజయవాడ మాకు అదృష్ట నగరం. నాన్నగారి పలు చిత్రాల బ్లాక్‌బస్టర్ల వేడుకలు ఇక్కడే జరిగాయి. ఆ సెంటిమెంట్‌ను, లక్‌ను మాతో తీసుకెళ్దామని ఇక్కడికి వచ్చాం" అని చరణ్ పేర్కొన్నారు. ఇంత వేడిలోనూ గంటల తరబడి ఎదురుచూసిన అభిమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

'పెద్ది' కథ గురించి మాట్లాడుతూ, "ఒక నటుడిగా ఎన్నో కథలు వింటాం. కొన్ని నచ్చుతాయి, కొన్ని ఆశ్చర్యపరుస్తాయి. కానీ 'పెద్ది' కథ విన్నప్పుడు నా గుండెకు హత్తుకుపోయింది. ఇది పదేళ్లకొకసారి వచ్చే అద్భుతమైన కథ. ఈ కథ నా సినీ ప్రయాణంలో దొరికినందుకు దర్శకుడు బుచ్చిబాబు గురువుగారైన సుకుమార్ గారికి కృతజ్ఞతలు. నా సినిమా లైబ్రరీలో ఇది చిరకాలం నిలిచిపోయే చిత్రమవుతుంది" అని అన్నారు.

ఇది ఎగిసిపడే మనిషి కథ కాదని, కింద పడిపోయిన వాడు తిరిగి ఎలా లేచి నిలబడ్డాడో చెప్పే కథ అని వివరించారు. ఈ సినిమా కోసం కష్టపడలేదని, ఎంతో ఇష్టంగా, ప్రేమతో పనిచేశామని స్పష్టం చేశారు. "మగధీర, రంగస్థలం, ఆర్ఆర్ఆర్ తర్వాత మళ్లీ ప్రతిరోజూ ఎప్పుడెప్పుడు షూటింగ్‌కు వెళ్లాలా అనిపించిన సినిమా 'పెద్ది'" అని చరణ్ తెలిపారు.

దర్శకుడు బుచ్చిబాబుపై రామ్ చరణ్ ప్రశంసల వర్షం కురిపించారు. "బుచ్చిబాబు కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. అతని ఆలోచనా విధానం అద్భుతం. రాసిపెట్టుకోండి, భవిష్యత్తులో ఇండియాలోని టాప్-3, టాప్-4 డైరెక్టర్లలో బుచ్చిబాబు పేరు కచ్చితంగా ఉంటుంది," అని జోస్యం చెప్పారు. అభిమానుల ప్రోత్సాహం, అండ లేకపోతే ఇంత కష్టమైన సినిమాలు చేసేవాళ్లం కాదని అన్నారు.

"మీకోసమే ఈ సినిమాలు. చేతులు విరగ్గొట్టుకోవడమే కాదు, అవసరమైతే రక్తం చిందించైనా మిమ్మల్ని అలరిస్తాను. చిరంజీవి గారికి కొడుకుగా, కల్యాణ్ బాబాయ్‌కి అబ్బాయిగా పుట్టిన నాకు సినిమా తప్ప ఇంకేమీ తెలియదు. నేను చనిపోయే వరకు మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తూనే ఉంటాను. ఇది రాసి పెట్టుకోండి" అంటూ అభిమానులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు వేదిక దద్దరిల్లింది.

ఈ సందర్భంగా చిత్రబృందానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్‌ను 'పెద్ది' చిత్రానికి అతిపెద్ద స్తంభం అని అభివర్ణించారు. సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ కొల్ల, ఎడిటర్ నవీన్ నూలీల పనితనాన్ని కొనియాడారు. నిర్మాత సతీష్ కిలారు గురించి మాట్లాడుతూ, "ఆయన తొలి సినిమా నిర్మాతలా కాకుండా 50 సినిమాలు తీసిన అనుభవజ్ఞుడిలా పనిచేశారు. కొందరు నిర్మాతల మాదిరిగా టీ తాగి వెళ్లిపోకుండా, ప్రతిరోజూ సెట్‌లో మాతోనే గడిపారు. మాకు వెన్నంటే నిలిచారు," అని ప్రశంసించారు.

హీరోయిన్ జాన్వీ కపూర్‌పై మాట్లాడుతూ, "చంద్రుడిలో ముక్క జారి నా పక్కన పడినట్టుంది. జాన్వీని చూసి శ్రీదేవి గారు ఎక్కడున్నా గర్వపడతారు. ఆమెకు గొప్ప భవిష్యత్తు ఉంది. తన తల్లి కంటే పెద్ద హీరోయిన్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు. చివరగా సినిమాలోని డైలాగ్‌ను గుర్తుచేస్తూ, "పెద్దిగాడు ఆట ఆడలేదు, పోరాడాడు. ఈ పెద్దిగాడి ఆత్మగౌరవాన్ని దుర్గమ్మ తల్లి సాక్షిగా మీరందరూ ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను" అని ముగించారు. అభిమానులందరూ జాగ్రత్తగా ఇళ్లకు వెళ్లాలని సూచించారు.

చరణ్ నటనకు కన్నీళ్లు వస్తాయి: దర్శకుడు బుచ్చిబాబు

ఈ కార్యక్రమంలో దర్శకుడు బుచ్చిబాబు సానా చేసిన భావోద్వేగ ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. సినిమా గురించి, తన ప్రయాణం గురించి ఆయన పంచుకున్న విషయాలు వేడుకకే హైలైట్‌గా నిలిచాయి.

ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ, "ఉప్పెన తర్వాత ఐదేళ్లకు ఈ సినిమా చేస్తున్నా. చాలా టెన్షన్‌గా, నెర్వస్‌గా ఉంది. చేతులు, కాళ్లు వణుకుతున్నాయి. 'పెద్ది' కేవలం కమర్షియల్ సినిమా కాదు. ఇది ఓ ఆటగాడి ఎమోషనల్ డ్రామా. ఆట ఒక మనిషికి గుర్తింపు, గౌరవం ఎలా తెచ్చిపెడుతుందో చెప్పే కథ. 'పెద్ది' అంటే అలలా ఎగసిపడిన వాడు కాదు, పడినా తిరిగి లేచిన మనిషి కథ" అని సినిమా ఆత్మను ఆవిష్కరించారు.

రామ్ చరణ్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తూ, "నా గురువు సుకుమార్ గారు నన్ను చరణ్ గారి దగ్గరకు తీసుకెళ్లారు. నేను కథ చెప్పగానే ఒక్క కరెక్షన్ కూడా చెప్పకుండా ఓకే చేశారు. రెండో సినిమాకే ఒక దర్శకుడిని నమ్మి, ఇంత పెద్ద బాధ్యత అప్పగించడం మామూలు విషయం కాదు. ఒక నిజాయితీ గల కథను, నిజాయతీ ఉన్న హీరో నమ్మి చేస్తే ఎలా ఉంటుందో 'పెద్ది' చూపిస్తుంది. సెకండాఫ్‌లో చివరి 40 నిమిషాలు చరణ్ గారి నటన చూసి కన్నీళ్లు రాకుండా ఉండవు. పదేళ్ల తర్వాత ఈ సినిమాను ఎలా గుర్తుంచుకుంటారని అడిగితే, నా సమాధానం 'రామ్‌చరణ్'" అని అన్నారు.

తనకు విజయవాడతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, "ఉప్పెన కథ సైకిల్ తొక్కుకుంటూ ఇక్కడే రాసుకున్నాను. నేను తండ్రిని కాబోతున్నానని తెలిసింది కూడా ఇక్కడే. దుర్గమ్మ ఆశీస్సులు నాకు ఎప్పుడూ ఉంటాయి" అని పేర్కొన్నారు. హీరోయిన్ జాన్వీ కపూర్ సినిమాకు కొత్త రంగు అద్దారని, ఆమె నటనలో హీరోయిజం కనిపిస్తుందని కొనియాడారు. సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్‌తో పనిచేయడం తన చిరకాల కోరిక అని, అది ఈ చిత్రంతో నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. జగపతి బాబు పోషించిన అప్పలసూరి పాత్ర కూడా ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుందని భరోసా ఇచ్చారు. జూన్ 4న కుటుంబసమేతంగా థియేటర్లకు వచ్చి, పట్టుదలతో విజయం సాధించిన 'పెద్ది' ప్రయాణాన్ని చూడాలని ఆయన కోరారు.



# బెంగళూరులో సంబరాలు లేవు..

# నేరుగా ఇళ్లకే ఆర్సీబి ఆటగాళ్లు!

- వరుసగా రెండోసారి ఐపీఎల్ టైటిల్ గెలిచిన ఆర్సీబీ
- బెంగళూరులో సంబరాలు లేకుండానే ఇళ్లకు బయల్దేరిన ఆటగాళ్లు
- డేటా ఆధారిత విశ్లేషణే విజయాలకు కారణమని వెల్లడి
- జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిన అనలిస్ట్ ఫ్రెడ్డీ వైల్డ్
- ఫ్రెడ్డీ సాయంతోనే తన బ్యాటింగ్ మెరుగైందన్న కెప్టెన్ రజత్ పటీదార్



వరుసగా రెండోసారి ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు తమ విజయాన్ని అభిమానులతో పంచుకోవడానికి కొంత సమయం పట్టేలా ఉంది. టైటిల్ గెలిచిన వెంటనే జట్టు ఆటగాళ్లు, సహాయక సిబ్బంది అహ్మదాబాద్ నుంచే నేరుగా తమ ఇళ్లకు, సెలవులకు బయల్దేరి వెళ్లనున్నారు. ఈ విషయాన్ని ఆర్సీబీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ మో బొబాట్ సోమవారం మీడియాకు వెల్లడించారు.

"దురదృష్టవశాత్తు మేమెవరమూ బెంగళూరు వెళ్లడం లేదు. నేను యూకేకు తిరిగి వెళ్తున్నాను. రజత్ తన కుటుంబంతో సమయం గడపడానికి ఇంటికి వెళుతున్నాడు. హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ హాలిడే ప్లాన్ చేసుకున్నాడు. కాబట్టి మా అభిమానులను కలుసుకోవడానికి మరికొంత కాలం వేచి ఉండాలి" అని బొబాట్ తెలిపారు.

ఒకప్పుడు ఐపీఎల్‌లో 'అండర్ అచీవర్స్'గా ముద్రపడిన ఆర్సీబీ, 2025 నుంచి అద్భుతంగా పుంజుకుని వరుసగా రెండు టైటిళ్లు గెలుచుకుంది. ఈ భారీ మార్పు వెనుక డేటా, అనలిటిక్స్‌తో కూడిన సమతుల్య విధానం కీలక పాత్ర పోషించిందని బొబాట్, కెప్టెన్ రజత్ పటీదార్ వివరించారు. లీడ్ అనలిస్ట్ ఫ్రెడ్డీ వైల్డ్, హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్, మెంటార్ దినేశ్ కార్తీక్ వంటి వారి ఆధ్వర్యంలో జట్టును నిర్మించడం నుంచి మ్యాచ్ వ్యూహాల వరకు ప్రతి విషయంలో డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.

"మేం కేవలం డేటాపైనే ఆధారపడం. ఆధారాలతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి ప్రాధాన్యత ఇస్తాం. ఇందులో డేటాతో పాటు నిపుణుల అనుభవం, అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటాం" అని బొబాట్ అన్నారు. ఈ విజయాల్లో అనలిస్ట్ ఫ్రెడ్డీ వైల్డ్ పాత్ర ఎంతో కీలకమని ఆయన ప్రశంసించారు.

కెప్టెన్ రజత్ పటీదార్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో తన ఆటతీరు మెరుగుపడటానికి ఫ్రెడ్డీ విశ్లేషణ ఎంతగానో ఉపయోగపడిందని చెప్పాడు. "కొందరు బౌలర్లను అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడినప్పుడు ఫ్రెడ్డీని సంప్రదించాను. అతని సూచనలు నా బ్యాటింగ్‌ను మెరుగుపరిచాయి. నా ఆటతీరులో మార్పుకు కారణం ఫ్రెడ్డీనే" అని పటీదార్ స్పష్టం చేశాడు.

## ఐపీఎల్-2026 డ్రీమ్ టీమ్ ఇదే...

## ఓపెనర్‌గా వైభవ్ సూర్యవంశీ... గిల్ కు నో ప్లేస్!

- ఐపీఎల్ 2026 బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్ వెల్లడి
- ఛాంపియన్ ఆర్సీబీ నుంచి ఐదుగురు ఆటగాళ్లకు చోటు
- 15 ఏళ్ల సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఓపెనర్‌గా అగ్రస్థానం
- ఈ జట్టుకు కెప్టెన్‌గా ఆర్సీబీ సారథి రజత్ పటీదార్
- పర్పుల్ క్యాప్ విజేత కగిసో రబాడకు కూడా స్థానం



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్ ముగియడంతో, టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లతో కూడిన 'బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్' పై విశ్లేషణలు వెలువడుతున్నాయి. మే 31న గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి టైటిల్ గెలుచుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఈ జాబితాలో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఆర్‌సీబీ నుంచి ఏకంగా ఐదుగురు ఆటగాళ్లకు ఈ జట్టులో చోటు దక్కడం విశేషం.
క్రీడా పండితుల విశ్లేషణల్లో 15 ఏళ్ల సంచలనం, రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీకి అగ్రస్థానం లభించింది. టోర్నీలో అద్భుత ప్రదర్శనతో ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న వైభవ్‌ను చాలామంది ఓపెనర్‌గా ఎంపిక చేశారు. వరుసగా రెండోసారి ఆర్‌సీబీకి టైటిల్ అందించిన రజత్ పటీదార్‌ను ఈ జట్టుకు కెప్టెన్‌గా పేర్కొన్నారు. గుజరాత్ టైటాన్స్ సారథి శుభ్ మన్ గిల్ కు ఈ జాబితాలో చోటు దక్కలేదు.

బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్ జాబితా:
వైభవ్ సూర్యవంశీ (రాజస్థాన్ రాయల్స్)
సాయి సుదర్శన్ (గుజరాత్ టైటాన్స్)
విరాట్ కోహ్లీ (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు)
హెన్రిచ్ క్లాసెన్ (సన్‌రైజర్స్ హైదరాబాద్)
రజత్ పటీదార్ (కెప్టెన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు)
కృనాల్ పాండ్యా (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు)
రషీద్ ఖాన్ (గుజరాత్ టైటాన్స్)
జోఫ్రా ఆర్చర్ (రాజస్థాన్ రాయల్స్)
భువనేశ్వర్ కుమార్ (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు)
కగిసో రబాడ (గుజరాత్ టైటాన్స్)
రసిఖ్ సలామ్ దార్ (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు)

ఈ టోర్నీలో వైభవ్ సూర్యవంశీ 16 మ్యాచ్‌ల్లో 776 పరుగులతో ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ పేసర్ కగిసో రబాడ 29 వికెట్లతో పర్పుల్ క్యాప్ అందుకున్నాడు. ఇక ఫైనల్‌లో అజేయంగా 75 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ, ఈ సీజన్‌లో మొత్తం 675 పరుగులతో సత్తా చాటాడు. ఇషాన్ కిషన్, ప్రిన్స్ యాదవ్, శుభ్‌మన్ గిల్‌లను ఇంపాక్ట్ ప్లేయర్లుగా ఎంపిక చేశారు.

# నీలం సంజీవరెడ్డికి భారతరత్న ఇవ్వాలి

## - నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** స్వర్గీయ నీలం సంజీవరెడ్డికి ఇప్పటివరకు దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ప్రధానం చేయక పోవడం అన్యాయమని, కనీసం ఇప్పుడైనా ఆయనకు భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం కడప జిల్లా వేంపల్లి లో స్వర్గీయ నీలం సంజీవరెడ్డి 30వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ భారత రాజకీయాలలో స్వర్గీయ సంజీవరెడ్డి ఒక విశిష్టమైన, విలక్షణమైన నాయకుడని అన్నారు.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా, భారత జాతీయ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి,పటిష్టతకు సంజీవరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ఒక ప్రధానమంత్రి పదవి తప్ప సంజీవరెడ్డి అన్ని పదవులు అలంకరించారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర మంత్రిగా, ఉప ముఖ్య మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా,లోక్సభ స్పీకర్ గా, భారత రాష్ట్రపతిగా ఇలా అన్ని పదవులు ఆయన అలంకరించారు. సంజీవరెడ్డికి పదవులు అలంకారం కాదు. పదవులకే ఆయన అలంకారం. ఆయన గొప్ప పరిపాలనా దక్షుడు. శ్రీశైలం డాం, నాగార్జునసాగర్,శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సంజీవరెడ్డి మానస పుత్రికలు. రాజకీయాలలో నైతిక విలువలకు ఆయన ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చారు. బస్సుల జాతీయకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతికూలంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చేసినందుకు ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. స్పీకరు నిష్పాక్షికంగా ఉండాలి అన్న ఉద్దేశంతో లోక్సభ స్పీకర్ అయిన వెంటనే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. బాబు రాజేంద్రప్రసాద్ మొదలుకొని ద్రౌపది ముర్ము వరకు ఇప్పటివరకు 15 మంది రాష్ట్రపతులు అయ్యారు. అందులో ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఒక్క సంజీవరెడ్డి మాత్రమే. స్వయంకృషి, స్వీయ ప్రతిభతో ఒక సామాన్యుడు మాన్యుడు,అసామాన్యుడు కాగలరని సంజీవరెడ్డి నిరూపించారు. రైతు బిడ్డ రాష్ట్రపతి కాగలరని, ఒక పల్లెటూరిగా వాసి ఢిల్లీ వాసి అయి దేశాన్ని పరిపాలించగలరని సంజీవరెడ్డి నిరూపించారు. మొక్కల్లో సంజీవని మొక్క శ్రేష్టమైనది. అలాగే రాజకీయ నాయకుల్లో సంజీవరెడ్డి శ్రేష్ఠుడు. నిక్కమైన మంచి నీలం వంటి వాడు నీలం సంజీవరెడ్డి. ఇప్పటివరకు దేశంలో అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న పురస్కారాన్ని భారత ప్రభుత్వం 53 మందికి ఇవ్వడం జరిగింది . అందులో స్వర్గీయ నీలం సంజీవరెడ్డి లేకపోవడం దురదృష్టం.15 మంది రాష్ట్రపతుల్లో 6 మందికి భారతరత్న ప్రధానం చేయడం జరిగింది . అందులో నీలం సంజీవరెడ్డి లేరు. ఏకగ్రీవంగా ఎన్నికైన నీలం సంజీవరెడ్డి లేకపోవడం శోచనీయం . తమిళనాడు నుంచి తొమ్మిది మందికి భారతరత్న పురస్కారం ప్రధానం చేయడం జరిగింది . ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్కరు కూడా లేరు. ఇప్పటికైనా భారత ప్రధానమంత్రి, భారత ప్రభుత్వం ఆలోచించి స్వర్గీయ నీలం సంజీవరెడ్డికి, స్వర్గీయ ఎన్టీఆర్ కు భారతరత్న ప్రధానం చేయాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, బద్రీనాథ్, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అలిరెడ్డిపల్లె బ్రిడ్జి వద్ద స్మశాన వాటికకు స్థలం కేటాయించవద్దు

### - తహశీల్దారుకు రైతుల వినతి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లె పాపాగ్ని నదిలోని అలిరెడ్డిపల్లె బ్రిడ్జి వద్ద ఆర్యవైశ్యల కొరకు శవదహన ఘాట్ ను ఏర్పాటు చేయవద్దని రైతులు కోరారు. సోమవారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దారు మోహన్ కృష్ణకు అలిరెడ్డిపల్లె, తూపల్లె, ఎగువ తూపల్లె గ్రామాలకు చెందిన రైతులు, నాయకులు స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించవద్దని వినతి పత్రం అందజేశారు.

పాపాగ్ని నదిలోని అలిరెడ్డిపల్లె బ్రిడ్జి వద్ద ఆర్యవైశ్యల కొరకు శవ దహన ఘాట్‌ను ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ జరుగుతున్నట్లు తెలిసిందని తెలిపారు. బ్రిడ్జి వద్ద శవ దహన ఘాట్ ఏర్పాటు చేస్తే మూడు గ్రామాల ప్రజలకు, అ ప్రాంతంలో పంటలు సాగు చేసే రైతులకు, ఎద్దుల కొండపైకి వెళ్లే భక్తులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. వేంపల్లె నుండి మూడు గ్రామాలకు వెళ్లేందుకు అ రహదారి తప్పా ఇతర రహదారి లేదని తెలిపారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా అలిరెడ్డిపల్లె, తూపల్లె, ఎగువ తూపల్లె గ్రామాల ప్రజలతో పాటు రైతులు, విద్యార్థులు కూడా రహదారి వెంట తిరుగుతుంటారని తెలిపారు. అలిరెడ్డిపల్లె రహ దారిలోని బ్రిడ్జి వద్ద శవ దహన ఘాట్ ఏర్పాటు చేస్తే రహదారిలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, మహిళలు భయభ్రాంతులకు గురి అయ్యే అవకాశం ఉందని తాహసిల్దారు దృష్టికి తెచ్చారు. ఎద్దుల కొండపై ఏడాది ఒక్కసారి ఉత్సవాలు జరుగుతాయని అ సమ యంలో అన్నదాన కార్యక్రమాలు కూడ భక్తుల కొరకు అ స్థలంలో ఏర్పాటు చేసేందుకు వీలు ఉంటుందని తెలిపారు. పండించిన పంటలను నూర్పిడి చేసుకొనేందుకు అస్థలం రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. కాబట్టి ప్రజలను, రైతులను, విద్యార్థులను, భక్తులను దృష్టిలో పెట్టుకొని బ్రిడ్జి వద్ద శవ దహన ఘాట్ కొరకు స్థలం కేటాయించకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. దీంతో స్పందించిన తాహసిల్దారు మోహన్ కృష్ణ ఇంకా ఆర్యవైశ్యల కొరకు తాము శవదహన ఘాట్ కు స్థలం కేటాయించలేదని తెలిపారు. ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగకుండా స్థలం కేటాయిస్తామని తాహసిల్దారు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో రైతులు చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగ సుబ్బారెడ్డి, వెంకటనారాయణ రెడ్డిలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై యువగర్జన"

- జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించిన వైసీపీ యువజన శ్రేణులు
- నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటం వద్దు
- కలెక్టరేట్ ఎదుట వైసీపీ ఆందోళన
- డీఎస్సీ అక్రమాలపై యువత ఆగ్రహం..
- 'చలో కలెక్టరేట్'లో మారుమోగిన నినాదాలు
- ఉద్యోగాల భర్తీలో పారదర్శకత కోరుతూ యువజన విభాగం నిరసన
- యువతకు న్యాయం చేయాలి..
- డీఎస్సీ అవకతవకలపై వైసీపీ పోరుబాట
- డీఎస్సీ అభ్యర్థుల పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా యువజన గళం



**నాయుడుపేట - సూర్య వాస్తవం :** కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ నియామక ప్రక్రియలో చోటుచేసుకున్న అవకతవకలు, అక్రమాలు, నిరుద్యోగ యువతకు జరిగిన అన్యాయానికి నిరసనగా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన "చలో జిల్లా కలెక్టరేట్" కార్యక్రమం సోమవారం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు శ్రీ కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు పాలేటి నాగార్జున ఆధ్వర్యంలో యువజన నాయకులు, కార్యకర్తలు జిల్లా కలెక్టరేట్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. డీఎస్సీ నియామకాల్లో పారదర్శకత కొరవడిందని, అర్హులైన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో యువతకు ఉద్యోగాల పేరుతో భారీ హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ ప్రక్రియలోనే అనుమానాలకు తావిచ్చే విధంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. డీఎస్సీ పరీక్షలకు సిద్ధమై ఎన్నో ఆశలతో ఎదురుచూసిన వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తును ప్రభుత్వం అయోమయంలోకి నెట్టివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అభ్యర్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం తరఫున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. యువత ఆకాంక్షలను విస్మరించే ఏ ప్రభుత్వాన్నైనా ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ఇంచార్జి లక్ష్మీ ప్రసన్నకుమార్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు పాలేటి నాగార్జున, దొరవారిసత్రం మండల అధ్యక్షుడు అల్లూరు రాహుల్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా సెక్రటరీ సాయి జగన్నాటి, నాయుడుపేట టౌన్ యువజన నాయకుడు కాలగంధ సునీల్, జిల్లా యువజన విభాగ కార్యవర్గ సభ్యుడు రాకేష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల ఎస్సీ సెల్ నాయకుడు కొప్పాల చందు, యువజన నాయకులు మనోజ్, రాకేష్, మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లవారుజామునే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**తనకల్లు - సూర్య వాస్తవం:** శ్రీ సత్య సాయి జిల్లా మండల కేంద్రంలో ఇందిరానగర్ కాలనీ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ, జై కుమార్, కుల్లాయప్ప సచివాలయం సిబ్బందితో తెల్లవారుజామునే, సోమవారం ఒకటో తారీఖున గడపగడపకు తిరుగుతూ వృద్ధులకు వితంతువులకు లబ్ధిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న పెన్షన్ పెంపు నిర్ణయం వృద్ధులు వితంతువులకు గొప్ప వరంగా భావిస్తున్నారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొనారు .

# అతివేగం -- నిర్లక్ష్యం.. మరో ప్రాణాన్ని బలిగొన్నాయి

- ఎదురెదురుగా ఢీకొన్న బైక్‌లు
- ఘటనాస్థలంలోనే వ్యక్తి మృతి.. ఇద్దరి పరిస్థితి విషమం
- 71వ జాతీయ రహదారిపై మృత్యు ఘంటికలు
- చవటకండ్రిగ వద్ద ఘోర ప్రమాదం.. కుటుంబ పెద్ద మృతి

**పెళ్లకూరు- సూర్య వాస్తవం:** తిరుపతి--నాయుడుపేట 71వ జాతీయ రహదారిపై మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాంగ్‌రూట్‌లో వచ్చిన బైక్ ఎదురుగా వెళ్తున్న స్కూటీని ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషాదకర ఘటన సోమవారం ఉదయం పెళ్లకూరు మండల పరిధిలోని చవటకండ్రిగ గ్రామ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు, కోట మండలం గూడలి గ్రామానికి చెందిన గుంటక వెంకటేష్ (45), ఆయన భార్య గౌరమ్మ (37) జూపిటర్ స్కూటీపై తిరుపతికి బయలుదేరారు. అదే సమయంలో తొట్టంబేడు మండలం లింగమ నాయుడుపల్లి గ్రామానికి చెందిన హరి పల్సర్ బైక్‌పై రాంగ్‌రూట్‌లో అతివేగంగా ప్రయాణిస్తూ చవటకండ్రిగ సమీపానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న స్కూటీని బలంగా ఢీకొట్టాడు.ప్రమాదం తీవ్రతకు గుంటక వెంకటేష్ తీవ్ర గాయాల పాలై ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. ఆయన భార్య గౌరమ్మతో పాటు పల్సర్ బైక్ నడుపుతున్న హరి తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను నాయుడు పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం శ్రీకాళహస్తిలోని ఎంజేఎం ఆసుపత్రికి తరలించారు.మృతి చెందిన వెంకటేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. ఘటనపై పెళ్లకూరు ఎస్సై ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, తిరుపతి--నాయుడుపేట 71వ జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న ప్రమాదాలు వాహనదారులను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. అతివేగం, రాంగ్‌రూట్ ప్రయాణాలు, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.




# మెగా డీఎస్సీలో అవకతవకలు, అక్రమాలు

### - మెరిట్ అభ్యర్థులకు జరిగిన అన్యాయాలకు నిరసనగా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా



గుత్తి - సూర్య వాస్తవం: గుత్తి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి పిలుపు మేరకు వైస్సార్సీ పీ యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఛలో కలెక్టర్ కా ర్యాలయంలో భాగంగా ఈరోజు అ నంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మెగా డీఎస్సీ నియామకా ల్లో చోటుచేసుకున్న అవకతవకలు, అక్రమాలు,అర్హత మరియు మెరిట్ ఉన్న అభ్యర్థులకు జరిగిన అన్యాయాలు, మోసాలకు నిరసనగా చేప ట్టిన యువజన విభాగం సమారా బే రి కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు అనంత వెంకటరామి రెడ్డి,జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ తో పాటు జిల్లా మ హిళా విభాగం ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధ యాదవ్, వీరితోపాటు పా ల్గొన్న వైస్సార్సీపీ యువజన విభా గం గుంతకల్లు నియోజకవర్గం అధ్య క్షులు అబ్దుల్ బాసిత్,గుంతకల్లు పట్టణ అధ్యక్షులు బోయ మనోజ్ కు మార్,మండల అధ్యక్షులు శాంతన యుడు,మండల ఉపాధ్యక్షలు దుశాంత్, పామిడి మండల అధ్యక్షులు సుధీర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి,యువజ న విభాగం నాయకులు పాల్గొనటం జరిగింది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )